జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 349 విశాఖపట్నం | బుధవారం 16 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఎర్రకోటపై పదవసారి..
# త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మోడి ..



ఎర్రకోట (న్యూఢిల్లీ) : 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ... ఎర్రకోటపై ప్రధాని మోడి జాతీయ జెండాను ఎగురవేశారు. మోడి జెండా ఎగరవేసిన వెంటనే ఆర్మీ హెలికాప్టర్స్‌లో పూల వర్షం కురిపించారు. వరుసగా 10వసారి ఎర్రకోటపై ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగువేశారు. ఎర్రకోటకు వెళ్లడానికి ముందుగా ప్రధాని నరేంద్ర మోడి రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. అక్కడ మహాత్మగాంధీకి గాంధీకి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోటకు బయలుదేరారు. జాతీయ జెండా ఎగర వేసిన అనంతరం ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఈ వేడుకల నేపథ్యంలో ఢిల్లీలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

## ఎపిలో గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చిన...
# ఘనత మాదే: జగన్



విజయవాడ: 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్, వైయస్ భారతి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ప్రజలందరికీ 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారులకు జగన్ మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ, "గాంధీజీ ఇచ్చిన అహింస, శాంతి సందేశాన్ని.. భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ సాహసాన్ని.. టంగూరి, అల్లూరి, పింగళి త్యాగనిరతిని.. లక్షలాది సమరయోధుల బలిదానాన్ని గుర్తుచేస్తూ మన జాతీయ జెండా ఎగురుతోంది. ఈ జెండాకు రాష్ట్ర ప్రజల తరఫున సెల్యూట్ చేస్తున్నాం" అని అన్నారు. 50 నెలల తమ ప్రభుత్వ పాలనలో గ్రామ స్వరాజ్యానికి అర్థం తెచ్చామని జగన్ చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ అమలు చేయని గొప్ప మార్పు ఇది అని వివరించారు. "ఆక్వా రైతులను రూ. 1.50కే విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం మనదే. పాడి రైతులకు పాలవెల్లువ కార్యక్రమం తీసుకొచ్చాం. మూతబడిన చిత్తూరు డెయిరీతో పాటు సహకార సంఘాలకు జీవం పోశాం. భూవివాదాల ఆస్కారం లేకుండా రైతన్నకు మంచి చేస్తున్నాం. 1.54లక్షల ఎస్టీ రైతులకు 3.23లక్షల ఎకరాల్లో పట్టాలు పంపిణీ చేశాం. ప్రాధాన్య క్రమంలో ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నాం. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా సాగుతున్నాయి. వంశధార ఫేజ్-2, వంశధార- నాగావళి అనుసంధానం పనులు చేపట్టాం. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు..

## మాస్టర్ కీ ఛానల్ కార్యాలయంలో
# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మాస్టర్ కీ టీవీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యారావు, బి ఎం వినోద్ కుమార్, నేరెళ్ల కోటేశ్వరరావు, రామకృష్ణ, ఓ. నాగేశ్వరరావు, కుసుమ భోగరాజు, రాముడు, దయానంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొదట అతిథులు పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగాలు, కృషి, పట్టుదల కారణంగానే స్వతంత్ర భారతం అహింస ద్వారా ఏర్పడిందని అన్నారు. మహనీయుడు అంబేద్కర్ వల్లే విలువైన రాజ్యాంగం మనకు లభించిందన్నారు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు నిండినప్పటికీ దేశంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం హక్కులు నెరవేరుతున్నాయా అని ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. భారత దేశంలోని అట్టడుగున ఉన్న ప్రజలు ఇప్పటికీ దారిద్ర్యాన్ని అనుభవిస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పార్స్ నేషనల్ కన్వీనర్ మరియు స్నేహ గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. కె. శివభాగ్యా రావు మాట్లాడుతూ.. 76 సంవత్సరాలుగా పూరి గుడిసెలు పూరి గుడిసెల గానే ఉందన్నారు, జీడీపీ పెరిగినప్పటికీ మత స్వేచ్ఛ గురుంచి ఇంకా పోరాడుతూనే ఉన్నామని, కుల సర్టిఫికెట్స్ గురుంచి పోరాడుతూనే ఉన్నామని, 76 సంవత్సరాలు వచ్చినప్పటికీ అడుక్కునే వారి శాతము తగ్గలేదన్నారు. దేశంలో మీడియా వ్యవస్థ ఒక కులానికి, మతానికి, పార్టీకి అనుగుణంగా వ్యవహరిస్తుందని అన్నారు. అందుకే మీడియాను వికేంద్రీకరణ పద్ధతిలో నడపించాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలానికి మీడియా ఓనర్ ఉండాలనే సదుద్దేశంతో మాస్టర్ కీ టీవి ముందుకు వెళుతుందని వివరించారు.

(మిగతా 2లో..)

## 2047లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలి: రాష్ట్రపతి



దిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడారు. మువ్వన్నెల జెండా చూస్తే మన హృదయం ఉప్పొంగుతుందని చెప్పారు. దేశ జీడీపీ ఏటా పెరుగుతోందని వివరించారు..భారత్.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని కొనియాడారు. " దేశంలో గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆదివాసీల అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మన మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ ఏడాది చంద్రయాన్-3ను ప్రయోగించుకున్నాం. చంద్రయాన్-3 జాబిల్లిపై అడుగుపెట్టే ఘడియ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టాం. సౌర, పవన విద్యుదుత్పత్తి పెంచే కార్యక్రమాలు చేపట్టాం. 2047లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలి. స్వాతంత్ర్య దినోత్సవం ఈ విషయాన్ని మరోసారి గుర్తు చేస్తోంది" అని రాష్ట్రపతి తెలిపారు..

# ఆకట్టుకున్న శకటాలు
## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అలరించిన అలంకృత శకటాలు








రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 13 అలంకృత శకటాలు తమ తమ శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాయి. ఉత్తమ శకటాల ఎంపికకై సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మునిసిపల్ శాఖ విశ్రాంత డి ఈ జెట్టి రామకృష్ణ మోహన్ రావు, ఆంధ్రా లయోలా కళాశాల అధ్యాపకులు డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఇక 'పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షణ (సర్కారు బడుల్లో గ్లోబల్ చదువులు), వైద్య ఆరోగ్య శాఖ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ (సేవా వారధులు - గ్రామ వాలంటీర్లు) శకటాలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులను అభినందిస్తూ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

డీజీపీ కె.రాజేంద్ర నాథ్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా తాతా లతో పాటు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ లు పోతుల కిరణ్ కుమార్, శ్రీమతి టి కస్తూరిబాయ్ వారి సిబ్బంది పర్యవేక్షించారు. ఈ వేడుకల అనంతరం శకటాలు నగర పుర వీధుల్లో సంచరించి నగర వాసులను అలరింపచేశాయి.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV NEWS IS RIGHT

# మాస్టర్ కీ ఛానల్ కార్యాలయంలో..

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**(మొదటి పేజీ తరువాయి)**
ఈ విధంగా ఛానెల్‌ను నిర్మించి, ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేయాలనే తాపత్రయంతో స్నేహా గ్రూప్ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వందేమాతర ట్రైన్ లాంటివి ఇందిగాంధీ టైం లో నే జపాన్ లో స్టార్ట్ చేసారు అన్నారు. 76 సవత్సరాలు వచ్చిన ఇప్పటికి జీడీపీ లో వ్యత్యాసం కనిపిస్తుందని అన్నారు. పేదవారు ఇంకా పేదవారుగానే ఉన్నారన్నారు. మీడియాను ప్రతిఒక్కరికి దగ్గరికి నడిపిస్తున్న ప్రతి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పలువురు అతిథులు మాట్లాడుతూ.. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కీ టీవీ ఇన్పుట్ ఎడిటర్ దుర్గాప్రసాద్, డెస్క్ ఇంచార్జ్ పురుషోత్తం, కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, సుదా మాధురి, సిబ్బంది, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే పాఠశాల విద్యార్థులకు నగదు పురష్కారాలు



గుడివాడ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఎస్‌జిఆర్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదివిన 87-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం 10వ తరగతిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బిఎస్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చీకటి రాంప్రసాద్, సముద్రాల దుర్గాప్రసాద్, వాసే మురళీ, ఆలమూరి సత్యనారాయణ, కొత్త సుబ్బారావు, రేమల్లి సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 76 కిలోమీటర్ల సైకిల్ రైడ్



గుడివాడ : స్వాతంత్ర దినోత్సవాన్ని పరిష్కరించుకొని మంగళవారం గుడివాడ సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో 76 కిలోమీటర్ల సైకిల్ రైడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రముఖ వైద్యులు మాగంటి శ్రీనివాసరావు, పొట్లూరి వంశీ, పుట్టగుంట సతీష్‌లు మాట్లాడుతూ స్థానిక నెహ్రూసెంటర్ నుండి ప్రారంభమైన సైకిల్ రైడ్ నియోజకవర్గం మొత్తం 76 కిలోమీటర్లు కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో తిరిగి అందరికీ ఆరోగ్యం, వ్యాయామం పట్ల అవగాహన కలిగించేలా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. 40మంది సభ్యులతో నేడు స్వాతంత్ర దినోత్సవ పురష్కరిచుకుని రైడ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సైకిల్ రైడ్‌లో సభ్యులు గంటా సురేష్, రావి శ్రీహర్షచౌదరి, తదితరలు పాల్గొన్నారు.

## నమ్మి అప్పారావు యాదవ్ ఆధ్వర్యంలో జెండా వందనం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం బ్రాహ్మణ వీధిలో ఉన్న యాదవ కళ్యాణ మండపం వద్ద వ్యవస్థాపక , పూర్వ అధ్యక్షులు మరియు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ స్పోక్స్ పర్సన్ నమ్మి అప్పారావు యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు కొనకళ్ళ విద్యాధరరావుతో కలిసి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా అప్పారావు యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి మనం అనుభవిస్తున్న స్వతంత్ర భారతదేశమని స్వతంత్ర పోరాటంలో పాల్గొని అమరులైన త్యాగాలను కొని ఆడారు. ఎందరో



మహానుభావులు మన భవిష్యత్తు కోసం మాతృభూమి సంకెళ్లను తెంచేందుకు బ్రిటిష్ పాలకులపై ఉక్కు పాదం మోపి విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్ల ఆగష్టు 14 రాత్రి స్వాతంత్రాన్ని ప్రకటించడం జరిగిందని గుర్తు చేస్తూ జాతీయ జెండాను ఎగుర వేయడం జరిగినది. అనంతరం స్థానిక శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు జన్మదినం మరియు ఆవాల మారుతి జన్మదినం కావడం చేత శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురిపాల దుర్గారావు కోలా ప్రసాద్ దేవర సురేష్ కోరాడ శేషుబాబు బొబ్బిలి దుర్గారావు పొట్లేలు నగేష్ మొగుడా రవి పల్లా మురళి మురిపాల రామకృష్ణ నమ్మి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు కొనకళ్ల విద్యాధరరావు సమక్షంలో నమ్మి అప్పారావు యాదవ్ కు చిరు సత్కారం చేయడం జరిగింది.

# ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గుడివాడ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. చిన్నారులు త్రివర్ణపతకాలు చేతబూని సందడి చేశారు. మంగళవారం పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పద్మావతి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తి తమ విధులు సక్రమంగా నిర్వహించాలని పౌరులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నేరవేర్చిన రోజు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక కోర్టు భవనాల సముదాయములో....

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఏలూరురోడ్డులోని కోర్టు భవన సముదాయాల ఆవరణలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, జెండాను ఎగరచేశారు. అమె మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశంలో ప్రతి వ్యక్తి తమ విధులు సక్రమంగా నిర్వర్తించిన రోజునే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎ.పూర్ణిమ, పి.గాయత్రి, కె.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బసుస్టాండు సమీపంలోని ఆటో వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఆర్‌టిసి బసుస్టాండు ఎదురుగా ఉన్న అటోస్టాండు వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్.ఐ గుడివాడ వరప్రసాద్, ఎఎస్ఐ ఎస్.శంకరరావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల సుధాకార్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పచ్చిగొర్ల చిన్నఎర్రబాబు, కార్యదర్శి వంగివరపు విజయ్, ఉపాధ్యక్షుడు పిన్నిబోయిన రాము, కోశాధికారి గొరేల అవినాష్, నాయకులు అత్తాటి సాల్మన్, అదంకి మణిక్కలరావు, అటో కార్మికలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక 17వ వార్డు ఉర్దూ స్కూల్‌లో..

స్థానిక 17వ వార్డులో మదరసా-ఎ-యాఖాబియ స్కూలు నందు జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భవిష్యత్ బద్రతదళం అధ్యక్షుడు వై.వి మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహాలు షేక్ తాజ్‌వుద్దీన్, పాఠశాల హెచ్.ఎం దిల్‌షాద్ బేగం, హాజీఫ్ సత్తర్, షుకుర్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో....

స్థానిక సత్యనారాయణపురంలో టిడిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద జాతీయ జెండాను రూరల్ అధ్యక్షుడు వాసే మురళీ, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకలు పోలాసి ఉమా, గోర్ల శ్రీలక్ష్మి, రామథేణు వేణు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ చౌక్‌లో జాతీయజెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శౌంరి దామోదరరావు, తేలు సత్యనారాయణ, బడుగు వెంకటేశ్వరరావు, ఎం.మంగరాజు, పొలగాని కృష్ణ, మాధవరావు, ఎం,ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక అంబేడ్కర్ భవానంలో ..

స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేడ్కర్ భవనంలో ఆదిమాంధ్ర జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు అధ్వర్యంలో రైల్వే యూనియన్ నాయకులు కిరణ్, కంచర్ల సుధాకర్, దారం కరుణాకర్, కొదమాల గంగాధరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తదితరలు పాల్గొన్నారు.

స్థానిక రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో...

రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షలు కె.కిరణ్‌కుమార్, కార్యదర్శి రంగరావు, కోశాధికారి రామరావుల ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గల యూనియన్ కార్యాలయంలో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు పొంగులేటి జయరాజు, స్టేషన్ మాస్టర్ డి.రమేష్, పిడబ్ల్యాయు శ్రీనివాసరావు, సిపిడబ్ల్యాయు కె.శ్రీనివాసరావు, ఐఓడబ్ల్యా ప్రసాద్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకులో...

స్థానిక ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ) జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనతరం దివంగత ఎమ్మెల్యే రావి హరిగోపాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి.ఇ.వో తుమ్మల సాయి చౌదరి, బ్యాంకు డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవిహార్ పార్కు నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అనంతపురం: నగరంలో 32 వ డివిజన్ నందున్న బుద్ధావిహార్ పార్కు నందు 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కమిటీ ప్రధాన కార్యదర్శి మిద్దె రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుద్ధ కమిటీ వారిచే బుద్ద ప్రతిమ దగ్గర తొలుత పతాకావిష్కరణ గావించి, జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్బంగా విచ్చేసిన వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో పెద్దలు ఎన్నో త్యాగాలు, చివరికి తమ ప్రాణాలనే ఫణంగా పెట్టి పోరాడి సాధించారన్నారు. వారి అడుగు జాడల్లో నడిచి వారి స్ఫూర్తిని, ఆఉ ఫలాలను దేశంలోని అన్ని కులాల మతాల రాష్ట్రాల ప్రజలకు అందేలాగా ప్రభుత్వం, అధికారులు, కృషి చేయాలన్నారు. చివరిలో పెయింటర్ సుబ్రహ్మణ్యం వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## వాడ వాడలా ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కార్వేటినగరం (ప్రజాపాలన): కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లతా బాలాజీ, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీవో మోహన్ మురళి, మాజీ సైనికులు, మండలవిద్యాశాఖ అధికారులు మనోజ్ కుమార్, విజయ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవికుమార్ రాజు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల భాగ్యలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గోపీనాథ్, స్థానిక పంచాయతీ కార్యాలయంలో దనంజయవర్మ, ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్ సి బి సీఐ నాగరాజు, ఎస్ ఐ దస్తగిరి, జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ప్రిన్సిపాల్ శేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం, ఐ టీ ఐ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ పద్మ సునంద, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు యుగంధర్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ఫంక్షన్ హాల్ భవనంలో మోహన్ రెడ్డి వారి వారి కార్యాలయాల్లో స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల గురించి కొనియాడారు. జాతీయ పతాకాన్ని ఎగరవేశారు, స్వీట్లు పంపిణీ చేశారు.

## 59వ డివిజన్ లో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి: సెంట్రల్ నియోజకవర్గం 59వ డివిజన్ కార్యాలయం నందు ఈ రోజు 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు ఎండి రూహుల్లా ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ చైర్మన్ పూ నూరి గౌతమ్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా హఫీజుల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని డివిజన్లో అజిత్ సింగ్ నగర్ రైతు బజార్ నందు ఈవో ఆధ్వర్యంలో మరియు చల్లగాలి ఐజయ్య రోడ్డు నందు చల్లగాలి భాను చల్లగాలి సతీష్ మార్బుల్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ రోడ్ లో గల రచ్చబండ నందు పేతురు బాబాయ్ మరియు ఇందిరా గాంధీ బొమ్మ వద్దా సంజీవయ్య చౌక్ శాంత కుమారి ఆధ్వర్యంలో మరియు ఎంకే బ్రేగ్ హై స్కూల్ నందు మరియు లెనిన్ సెంటర్ వద్ద రమేష్ రెడ్డి ఆఫీస్ నందు గంగానమ్మ గుడి వద్ద గల సాయి టాలెంట్ పబ్లిక్ స్కూల్ నందు రామా నగర్ కాలనీ నందు సాంబశివరావు ప్రకాష్ బాబురావు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది.

### జె ఎన్ టి యూ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి. )స్థానిక జె ఎన్ టి యూ నరసరావుపేట కళాశాలలో 77 వ భారత స్వతంత్ర దినొత్స ము సందర్భముగా జెండ వందనము కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసరు %జష్ట్ర% శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్రీడం ఫైటర్స్ యెక్క త్యాగాల వలన మనకి భారత స్వతంత్ర దినొత్స ము రావడము జరిగినది అని , రాజ్యయంగం యెక్క ప్రయోజనాలు వాటి విలువలు గురంచి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టరు జి పి రాజు వివిద విభాగల అధిపతుల అద్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నరు.

### ధర్మవరం ప్రతిభ స్కూల్లో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రతిభ స్కూలు ఆవరణలో స్కూల్ అధినేత దాసం శేషారావు జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేసారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, చరిత్రను తెలుసుకోవాలని అన్నారు.దేశభక్తి గీతాలు, నృత్యాలు,మార్చ్ ఫాస్ట్ విద్యార్థులు ప్రదర్శించారు. స్కూల్ ఆవరణ అంతా ఉట్టిపడేలా జెండా పండుగకు త్రివర్ణపతాకాలతో అలంకరించారు.దేశభక్తిని చాటుతూ ప్రీ ప్రైమరీ చిన్నారులు వివిధ రకాలగా దేశ నాయకుల వేషధారణలో వచ్చి స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరావు,హెచ్ఎం సత్యనారాయణ ,కోఆర్డినేటర్ శ్రీమతి రాణి, ఇంచార్జి శ్రీమతి సుజాత ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ వీరకృష్ణ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.తిరుమాలి గ్రామంలో ఉన్న 3 స్కూళ్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఆయన కుమార్తె రూప పుట్టినరోజు సందర్భంగా పెన్నులు,పెన్సిల్లు, స్కేళ్లు మరియు పౌచ్చులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబెర్ పసల నాగేశ్వరరావు,సూతి ప్రసన్న,బద్ధి కృష్ణ,వార్డ్ మెంబర్లు మాగాపు శ్రీను, ఇమ్మంది అబ్బు,పంచాయతీ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

### ట్రై సైకిల్ అందజేసిన కొవ్వలి ఫౌండేషన్



నరసాపురం, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి) : నిరుపేదలకు, నిస్సహాయులకు సేవలు అందించడంలోనే మానవజన్మకు సార్ధకత లభిస్తుందని కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా జయలక్ష్మి శ్రీధర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక కొవ్వలి ఫౌండేషన్ కార్యాలయంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆర్ధిక సహకారంతో దివ్యాంగుడైన యడ్లపల్లి మల్లేశ్వరరావుకు ట్రై సైకిల్ ను జయలక్ష్మి, శ్రీధర్ లు అందజేసి మాట్లాడారు. సేవలోనే పరమానందం ఉందని, మానవసేవే మాధవసేవ అని మన పూర్వీకులు చెప్పారని అన్నారు. పదిమందికి మేలు చేస్తున్నప్పుడు కలిగే భావనను వర్ణించలేమని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు సేవా సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు నిరుపేదలకు సహాయ, సహకారాలు అందించేందుకు కొవ్వలి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసి ఏడాదిలో ఎన్నో సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, నంద్యాల బాబు, రేవు పద్మారావు, బొగిరెడ్డి ముత్యం, మల్లాడి మూర్తి, గునిశెట్టి రామకృష్ణ, పెమ్మాడి శశి, లక్కు శ్రీను, చినమిల్లి రాధ, నందా రామకృష్ణ, వడ్డీ ఆకేష్, దినేష్, ముస్కుడి రవి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట టిడిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి జండా వందనం నిర్వహించారు. అనంతరం భాష్యం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు జాతీయ గీతాలు ఆలకించారు. పిల్లలకూ టిడిపి కార్యకర్తలకు స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు . సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా మంచి ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకుంటున్నామని అదేవిధంగా టిడిపి కార్యాలయం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని పిల్లల జాతీయ గీతాలతో కార్యకర్తల సమక్షంలో జండా ఎగరేయడం ఆనందంగా ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు కృషి చేశారని వారికి మనం ఎప్పుడూ రుణపడి ఉండాలని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులతో భావి భారత పౌరులుగా తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, గోడే బాల, వేములకొండ జోగారావు, మాజీ ఎంపీటీసీ పీల వెంకటలక్ష్మి మహేష్, ఎస్. చంద్రశేఖర్, నేలూరి గణేష్, బోండా రాజేష్, కొండ్రోతు శ్రీను, నండ్లచిరంజీవి, దేగల సత్తిబాబు, పలివెల ఏసురాజు, కోడూరి రమేష్, తుమ్మల కిషోర్, కె%శీ%గంరామకృష్ణ, మారిశెట్టి గంగ, ముక్కాపాలు బాబు, నల్లమాటి ఆనంద్, కొండ్రోతు బాబురావు, సాంబత్తుల రాజేష్, గెద్దాడ సత్యవేణి, మల్లు వలస ఈశ్వరరావు, పప్పల శ్రీను, పుర్రే వీరబాబు, చందక శంకర్, కెంగం బుజ్జి, గొర్రెల వీరబాబు, వాకా గోవింద రెడ్డి, కందరాడ చంద్రావు, వాన శెట్టి శ్రీను, నాగిరెడ్డి భాస్కర్ రావు, గారపాటి సత్తిబాబు, కేసు బోయిన చిన్ని, వెల్డింగ్ శ్రీను, టిడిపి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### హాండ్స్ ఆఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ కు ఉత్తమ ప్రతిభ అవార్డు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 15.(ప్రజా పాలన ప్రతినిధి): హ్యాండ్సప్ ఆఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ కు ఉత్తమ సేవా ప్రతిభ అవార్డు ఇన్చార్జి మినిస్టర్ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభ అవార్డును అందుకున్నారు. మంగళవారం ఆగస్టు 15 సందర్భంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ ప్రముఖులు ప్రతిభ అవార్డును అందుకున్న ఆనంద్ బెంజిమెన్ ను అభినందించారు.

### స్వాతంత్ర్యం కోసం అసువులుబాసిన అమరవీరుల త్యాగాలను, మరిచిపోకూడదు: సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మం డలంలోని స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ని ర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వే ల్పుల పద్మకుమారి పంచాయతీ కార్యాలయంలో ప తాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూభారతదేశ స్వతంత్రం కో సం అసువులు బాసిన అమరవీరుల మహోన్నత త్యాగాలను, వారు ఆశించినమహోన్నతమైన ఆకాం క్షలను మరిచిపోకూడదని, వాటిని నెరవేర్చడమే దేశ ప్రజల ముందున్న మహోన్నత కర్తవ్యం అని ప్రజలకు పిలుపు ఇచ్చారు.దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అ ద్భుతమైనటువంటి ఫలితాలను సాధించిందని, దేశ పురోగతి కూడా ప్రగతి పదంలో కొనసాగుతున్నదని ఈ ప్రగతిని అభివృద్ధిని కొనసాగించాలని అన్నారు అదే సమయంలో దేశంలో వివక్షత, అంటరానితనం, అవిద్య,, అసమానతలు, పేద ప్రజలపై దాడులు, జ రుగుతున్నాయని ఇటువంటి రుగ్మతలను ప్రారదో లాలని ఆమె పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రా మపంచాయతీ కార్యదర్శి జి శ్యాం కుమార్. పంచా యతీ ఉప సర్పంచ్ బాడిశ పాపారావు. వార్డు సభ్యు లు వాలంటీర్లు రైతు విభాగం మండల అధ్యక్షులు బె నర్జీ, పూసలకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చేని కుమారి పాల్గొన్నారు

### కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



నరసాపురం, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): యునైటెడ్ కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణంలోని శ్రీ వశిష్ట స్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు, తులసి హాస్పిటల్ అధినేత డాక్టర్ బళ్ళ మురళి, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, కాపు వనితా క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, రాయల్ క్లబ్ సెక్రటరీ దేవేంద్ర ఫణికర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ముందడుగు వేసి భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, స్వాతంత్ర యోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వశిష్ట స్కూల్ ఇన్చార్జ్ పుప్పాల ఉషాకమల, వనితా క్లబ్ ప్రెసిడెంట్ పుప్పాల ఉమామహేశ్వరి సౌజన్యంతో ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపు వనిత క్లబ్ కార్యదర్శి బండి నాగవెంకట స్వర్ణలత, సహాయ కార్యదర్శి తోట భారతి, మంచెం దుర్గ భవాని, పుప్పాల శశికళ, తోట అరుణ, పుష్ప, గంటా వెంకటరమణ, జోశ్యుల సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

### 616 మీటర్ల త్రివర్ణ పతాకంతో భారి ర్యాలీ



కార్వేటి నగరం (ప్రజాపాలన) కార్వేటినగరం మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థలు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 616 మీటర్ల త్రివర్ణ పతాకాన్ని ర్యాలీ నిర్వహించారు. ఆజాద్ క అమృత్ మహోత్సవంలో భాగంగా పాఠశాల నుంచి కార్వేటినగరం పురవీధుల్లో గొప్పగా ర్యాలీ నిర్వహించారు. స్వతంత్ర్యం కోసం పోరాడిన నాయకుల వేషధారణలో బాల బాలికలు ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. జాతీయ జెండాను చేత పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ బజారు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్వతంత్ర్యం సమరయోధుల పోరాటఫలితం తో దేశ భక్తి గీతాలు ఆలకించారు. గాండ్ల మిట్ట కూడలిలో స్వతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఆట పాటలతో రక్తి కట్టించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి, పురుషోత్తం, కిషోర్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఎంపీడీఓ మోహన్ మురళి,ఎస్సై దస్తగిరి ఏ యస్ ఐ మునికృష్ణ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### 77వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

**మన కి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతుందా..**




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :అయితే ఎవరికి వచ్చింది స్వాతంత్ర్యం.. పంట పండించే రైతులు వచ్చిందా....కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి వచ్చిందా....పసి తనం లోనే రేప్ లకు గురి అవుతున్న ఆడ బిడ్డకి వచ్చిందా......కాలేజ్ కి , లేదా ఆఫీస్ కి అని వెళ్లి ఇంటికి రాకుండా ఎక్కడో హత్య కి గురి అయిన అక్క, చెల్లెళ్ళకు వచ్చిందా ..కుల మతాలకు అతీతంగా ఇద్దరు ప్రేమ జంట ఇష్టపడి పెళ్ళి చేసుకుంటే వాళ్ళని విడదెయ్యడం లో వచ్చిందా...ఇప్పటికీ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతున్న ఇప్పటికీ ఎంతో మంది చదువుకి, కూడు, గుడ్డ కి దూరం అయ్యి ఒక డ్రైనేజ్ లాంటి వాతావరణం లో చస్తు బ్రతుకు తున్నారు, వాళ్ళకి వచ్చిందా...ఒక మహిళ నీ రోడ్ మిద నగ్నం గా ఊరేగించిన సందర్భం గా వచ్చిందా....ఇప్పటికీ ఎంతో మంది చిన్న పిల్లలతో పని చేపిస్తున్నారు అందుకు వచ్చిందా...తల్లి దండ్రులను ఆస్తుల కోసం వేదించి ఆస్తులు వచ్చాక రోడ్ న వదిలేస్తున్నారు , అందుకు వచ్చిందా...ఎందుకు వచ్చింది, ఎవరికి వచ్చింది....స్వాతంత్రం...మీ దృష్టి లో స్వాతంత్రం వస్తె, అందరికి స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు.

### అధికారులకు ఘనంగా సన్మానం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : ఆగస్టు 15 : స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వందన మరియు ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పులి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న రుచి దాబా ప్రోప్రైటర్ పాలచర్ల నాగేంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అధికారులకు అనేక వత్తులు ఉంటాయి అవన్నీ ఎదుర్కొని ప్రజలకు సేవ చేయడం అనేది మాటలలో చెప్పలేనిది ఎంతోమంది అధికారులు ప్రతిక్షణం ఒత్తులకు గురి అవుతున్నారు వయసు పైబడే కొలది రోగాల బారిన పడుతుంటారు అటువంటి అన్ని ఎదుర్కొని పనిచేయడం అభినందనీయమని అన్నారు ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఇజ్జిన మల్లి మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న అధికారుల యొక్క సేవలను గుర్తి వాళ్ళ యొక్క సేవలకు అనుగుణంగా ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని మా స్వచ్ఛందసంస్థలు అయినా వందన మరియు ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్లు దినదినం అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తున్నాము వాటికి మీ అందరి యొక్క ఆదరభిమానాలు మాకు దీవెనలు అని అన్నారు అనంతరం వందన మరియు ఎంపీ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ద్వారా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు జగ్గంపేట తహశీల్దార్ బి శ్రీదేవి ఎస్ ఐ విద్యాసాగర్ ఉ పాధ్యాయులు కృష్ణమోహన్ సరోజినీ శ్రీనివాస్ మురళి శివ తాతాజీ సూర్యప్రసాద్ తదితర అధికారులకు ఘన సన్మానం చేసినారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 16, ఆగష్టు 2023

# అనంత గొంతుకల అద్భుత భారత్!

'మాటలు హృదయం నుంచి వస్తే అవి ఆత్మలోకి ప్రవేశిస్తాయి' అని పర్షియన్ మహాకవి జలాలుద్దీన్ రూమి అన్నాడు. గత ఏడాది నేను 145 రోజులు పాదయాత్ర చేస్తూ గడిపాను. ఈ గడ్డపై కడలి నుంచి కొండదాకా నడిచాను. కన్యాకుమారిలో సముద్రం అంచున ప్రారంభించి ఎండ, ధూళి, వానలో నడిచాను. అడవులు, పట్టణాలు, పర్వతసీమలను దాటుతూ నా ప్రియమైన కశ్మీర్ కోమల మంచు కొండలు చేరేవరకు నడిచాను. ఈ యాత్ర సాగిన అన్నిచోట్లా చాలా మంది నన్ను అడిగారు: ఈ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారు? ఎందుకు ఇలా ఆసేతు హిమాచలం నడుస్తున్నారు? దేనికోసం మీరు చూస్తున్నారు? మీ లక్ష్యమేమిటి? ఏమి కనుగొన్నారు? నేను ప్రేమి స్తున్నదేమిటి? నా జీవితంతో సహా దేనినైనా వదులుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నది దేనికోసం? అనేక సంవత్సరాలుగా ఎంతో బాధను, తీవ్రమైన నిందలను భరించగలిగేలా నన్ను చే?స్తున్నది ఏమిటి? ఈ భూమా? పర్వతాలా? సాగరమా? అది ఒక వ్యక్తా? ప్రజా సమూహమా? భావ సముదాయమా? నేను అభిమానిస్తున్నదేమిటో నికరంగా తెలుసుకోదలిచాను. నేను అవగాహన చేసుకోదలిచింది ఇంకేదో ఉంది. అనేక సంవత్సరాలుగా నేను ప్రతీ సాయంత్రమూ ఎనిమిది నుంచి పది కిలోమీటర్ల దూరం పరుగెత్తుతుండేవాణ్ణి. ఈ కారణంగా రోజుకు 25 కిలోమీటర్లు నడవగలనని అనుకున్నాను. ఓ పాతిక కిలోమీటర్లు నడవడం ఎంతో తేలిక అని నేను నిశ్చితంగా భావించాను. పాదయాత్ర ప్రారంభమయింది. కొద్ది రోజులలోనే నొప్పి నన్ను చేరింది. బాధ తీవ్రమయింది. గతంలో నా మోకాటి చిప్పకు గాయమయింది. దానితో కలిగిన నొప్పి కొద్ది గంటల ఫిజియోథెరపీతో పూర్తిగా తగ్గిపోయింది. అయితే ఇప్పుడు ఆ నొప్పి మళ్లీ తిరగబెట్టి ఎంతో బాధించసాగింది. మరుసటి రోజు ఉదయం కంటైనర్‌లో ఒంటరిగా కూర్చున్నప్పుడు దుఃఖం ఆగలేదు. ఇంకా 3800 కిలోమీటర్ల దూరాన ఉన్న గమ్యాన్ని ఎలా చేరుకోగలను? కుమిలిపోయాను. గర్వం దిగిపోయింది. అహంకృత ఆసరా కూలిపోయింది. పొద్దు పొడుపుకు ముందు విడీవీడని చీకటిలో నడవడం ప్రారంభించేవాళ్లం. వెన్వెంటనే మోకాటి చిప్పలో నొప్పి ప్రారంభమయ్యేది. ఆకలిగొన్న తోడేలు వలే అది నన్ను వెన్నంటి ఉండేది. నేను ఎప్పుడు నడక ఆపుతానా అని వేచి వుండేది. పాదయాత్ర ప్రారంభమైన కొద్ది రోజుల అనంతరం నా ఫిజియోథెరపిస్ట్ నాతో చేరాడు. నొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు సలహాలు ఇచ్చాడు. అయినా బాధ మిగిలిపోయింది. ఇక అప్పుడు ఒక కొత్త విషయం నా గ్రహింపులోకి రావడం ప్రారంభమయింది. పాదయాత్ర విరమిద్దామని ఆలోచించిన ప్రతీ సారీ, నడకకు స్వస్తి చెప్పాలనే సూచనను పరిగణనలోకి తీసుకున్నప్పుడల్లా ఎవరో ఒకరు పాదయాత్రను కొనసాగించేందుకు అవసరమైన శక్తిని నాకు కానుకగా ఇచ్చేవారు. ఒకసారి ఒక చిన్న బాలిక, మరొకసారి ఒక వృద్ధురాలు. ముద్దు గొలిపే ఆ బాలిక ఒక అర్థవంతమైన లేఖను ఇచ్చింది. అనురాగమయి అయిన ఆ వృద్ధ మూర్తి బనానా చిప్స్ ఇచ్చింది. అంతలో ఒక మనిషి హఠాత్తుగా పరుగెత్తుకు వచ్చి నన్ను ఆలింగనం చేసుకున్నాడు. ఒక నిశ్శబ్ద శక్తి నన్ను ఆవహించినట్టనిపించేది. అది నా లక్ష్య పరిపూర్తిలో ముందుకు సాగేలా చేసేది. అవును, చీకటి గుయ్యారంలా ఉన్న అడవిలో మిణుగురుల్లా, ఆ శక్తి ఎల్లెడలా నన్ను ఆవహిస్తుండేది. కొత్త శక్తి నాకు నిజంగా అవసరమైనప్పుడల్లా అది నాకు తోడయ్యేది, నేను ముందుకు సాగిపోయేందుకు మార్గదర్శిగా ఉండేది. పాదయాత్ర పురోగమించింది. తొలుత, నేను ఆలోచిస్తున్నదాన్ని, నా భావాలను ప్రతి ఒక్కరికి చెప్పాలని ఆకాంక్షించాను, ఆరాటపడ్డాను. మీరు ఎదుర్కొంటున్న సమస్యలను నేను అర్థం చేసుకున్నానని వారికి స్పష్టం చేయదలిచాను. వారి సమస్యలకు పరిష్కారాల గురించి మాట్లాడాను. కొద్ది రోజుల్లోనే నా వద్దకు వస్తున్న ప్రజల సంఖ్య బాగా పెరిగిపోయింది. నా మోకాటి చిప్పలో నొప్పి మళ్లీ తీవ్రమవసాగింది. వెల్లువలా వస్తున్న జనసమూహాలను అలా చూస్తూండేవాడిని. చిన్నా పెద్దా ప్రతీ ఒక్కరూ చెప్పే దానిని శ్రద్ధగా వింటూండేవాడిని. మేము నడుస్తున్న ప్రదేశంలో నిరంతరం కోలాహలం నిండుగా ఉండేది. చెవులు చిల్లులు పడే శబ్దాలు మారుమోగుతుండేవి. నినాదాలు నింగిలో ప్రతి ధ్వనిస్తుండేవి. కెమెరాలు క్లిక్ మంటూ దృశ్య ఘోషలు విన్పిస్తుండేవి. అయినా, ప్రతీ రోజూ ఎనిమిది నుంచి పది గంటలపాటు నేను కేవలం ఒక శ్రోతగా ఉండేవాణ్ణి. ఉన్నట్టుండి ఒక రోజు పూర్తిగా మూకీ భావంలోకి జారిపోయాను. అటువంటి అవ్యక్తానుభూతిని నేను అంతకు ముందు ఎన్నడూ పొంద లేదు. నా చేయి పట్టుకుని నాతో మాట్లాడుతున్న వ్యక్తి గళం తప్ప నాకు ఏమీ విన్పించడం లేదు. వినలేకపోతున్నాను కూడా. నేను బాలుడుగా ఉన్న నాటి నుంచి నాతో మాట్లాడే, నన్ను ప్రేరేపించే అంతర్వాణి నా నుంచి వెళ్లిపోయింది. అతడు ఒక రైతు. తన పొలాలు, పంటల గురించి మాట్లాడాడు. పాడైపోయిన పత్తిని చూపిస్తూ బాధతో వణికిపోయాడు. కన్నీటితో తడిసిపోయాడు. అతని కళ్లలో ఆశాజ్యోతులు ఆరిపోవడాన్ని గమనించాను. సంవత్సరాలుగా కూడగట్టుకొని ఉన్న బాధను అతని చేతుల్లో చూశాను. పనికిరాకుండా పోయిన పత్తిలో అతడు తన బిడ్డల భవిష్యత్తు కోసం పడుతున్న వేదన కనిపించింది. ఎండిపోయిన చూపులతో వెలవెల పోతున్న అతని ముఖంలో ఆకలి దప్పులతో అతడు గడిపిన అనేక రాత్రులను చూశాను. తనకు జన్మనిచ్చిన తండ్రి దీనంగా చనిపోతుంటే తాను ఎలా నిస్సహాయంగా చూస్తూ ఉండిపోవలసివచ్చిందీ అతడు చెప్పాడు. తన భార్యకు ఇవ్వడానికి తన వద్ద నయా పైసా కూడా మిగలకపోవడం ఎంత అవమానకరమయిందో ఆ అన్నదాత చెప్పాడు. నేను చెప్పగలిగేది ఏముంటుంది? నడక ఆపేసి, అతడిని ఓదార్పుగా కౌగలించుకున్నాను. ఇటువంటి అనుభవమే మళ్లీ మళ్లీ ఎదురయింది. బాలలతో సంభవించింది. మాతృమూర్తులతో తటస్థించింది. విద్యార్థులతో జరిగింది. దుకాణదారులు, వడ్రంగులు, శ్రామికులతో సంభవించింది. విశ్రాంత సైనికులూ తమ బాధలూ వెళ్లబోసుకున్నారు. నాకు నా మనోరోదన వినబడటం లేదు, చుట్టూ ఉన్న శబ్దాలూ వినపడటం లేదు. నా చెవిలో మాట్లాడుతున్న వ్యక్తి నుంచి నా దృష్టి ఏ మాత్రం మరలడం లేదు. నాలో అప్పటికే గూడుకట్టుకొని ఉన్న నిశ్చితాభిప్రాయాలు నా నుంచి వెళ్లిపోతున్నాయి. తాను పరీక్షల్లో పాస్ కాలేకపోతానేమోనని ఒక విద్యార్థి భయాందోళనలతో అన్నప్పుడూ నేను వింటాను. బతకడానికి వీథుల్లో బిచ్చమెత్తుకోవడం మినహా గత్యంతరంలేని బాలలు కొంతమంది ఒక ఉదయం నా ముందు వణుకుతూ కన్పించినప్పుడు ఇకపై నేను నా టీ-షర్ట్‌లోనే నడవాలని నిర్ణయించుకున్నాను. నేను అభిమానిస్తున్నదీ, ఆరాటపడుతున్నదీ నా కళ్లముందు ఆవిష్కృతమైంది. నా ప్రియతమ భారతదేశం ఒక భూ ఖండం కాదు. అదొక భావ సముదాయం కాదు. అదొక ప్రత్యేక సంస్కృతి, చరిత్ర, మతం కాదు. ప్రజలకు ఆపాదించే కులం అంతకంటే కాదు. అది ప్రతీ ఒక్క భారతీయుని గళం. అది ఎంత బలహీనమైనది అయినా శక్తిమంతమైనదైనా కావచ్చు. కోటానుకోట్ల గళాల్లో నిగూఢంగా దాగి ఉన్న ఆనందం, భయం, బాధల సమస్తమే భారత్. ఇండియా వాణిని చెవొగ్గి వినేందుకు నా గళం, నా అకాంక్షలు, నా ఆరాటాలు నిశ్శబ్దమవాలి.

# ధాన్యం-ఆధారిత ఇథనాల్ మిశ్రమంపై పునరాలోచన అవసరం

ధాన్యం ఉత్పత్తి నుండి వచ్చే ఇథనాల్ వ్యవసాయ వ్యర్థాలను ఇంధనంగా మార్చడానికి ఉపయోగించబడుతుంది. ఈ ఇంధనాన్ని గ్యాసోలిన్ లేదా డీజిల్‌తో నడిచే ఆటోమొబైల్స్, ట్రక్కులు మరియు ఇతర వాహనాల్లో ఉపయోగించవచ్చు. భారతదేశం 2021-22లో 212.2 మిలియన్ టన్నుల ముడిచమురును దిగుమతి చేసుకోవడానికి దాదాపు %వి%119.2 బిలియన్లను వెచ్చించి, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ముడి చమురు దిగుమతిదారుగా ఉంది. కానీ ముడి చమురుపై ఆధారపడటం అనేది ఆర్థిక మరియు పర్యావరణం రెండింటికీ ఖర్చుతో కూడుకున్నది. దీర్ఘకాలంగా ఆచరణీయమైన జీవ ఇంధనంగా పేర్కొనబడింది, ఇథనాల్ ఇప్పటికే ముడి చమురు ఆధారిత ఇంధనాలైన డీజిల్ మరియు పెట్రోల్ వంటి ఇథనాల్ మిశ్రమంగా ఉపయోగించబడుతోంది. ప్రస్తుతం, పెట్రోల్ ఆధారిత ఉత్పత్తుల కోసం, ఈ ఇథనాల్ మిశ్రమం 10% వరకు ఉంటుంది. 2025 నాటికి ఇథనాల్ మిశ్రమాన్ని పెట్రోల్ ఆధారిత ఉత్పత్తులకు 20% మరియు డీజిల్ ఆధారిత ఇంధనాలకు 5% పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం సాధించినట్లయితే, మెరుగైన ఇథనాల్ మిశ్రమం ప్రతి సంవత్సరం %×చీ=% 30,000 కోట్ల విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తుందని అంచనా వేయబడింది, దేశం యొక్క గాలి నాణ్యత, ఇంధన భద్రతను మెరుగుపరుస్తుందని కాలుష్యాన్ని తగ్గిస్తుందని, అలాగే ఇది రైతు ఆదాయానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించి వ్యర్థ వ్యవసాయ ఉత్పత్తులను తగ్గిస్తుందని ప్రభుత్వం భావించినా వాస్తవానికి కథ భిన్నంగా ఉంది. ఇథనాల్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్రం ఆహార వ్యర్థాలు, వంట అవశేషాలను ఉపయోగించాలని చూడాలి . 2025 నాటికి ఇంధనంలో 20 శాతం ఇథనాల్‌ను కలపాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించిన కేంద్రం ఇప్పుడు ఆహారధాన్యాలను, ముఖ్యంగా ఆహార ధాన్యాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నది. డిసెంబర్ 2022 జూన్ 2023 మధ్య ఇథనాల్ తయారీదారులకు 13 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేసిన తర్వాత, స్టాక్‌లను కాపాడుకోవడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జూలై నుండి తాజా సరఫరాలను నిలిపివేసింది. 135 లక్షల టన్నుల బఫర్ ప్రమాణానికి వ్యతిరేకంగా 2023 ఆగస్టులో ఫుడ్ కార్పొరేషన్ వద్ద 243 లక్షల టన్నుల బియ్యం స్టాక్ ఉన్నప్పటికీ, ఆహార భద్రతా పథకాల కింద బియ్యం వార్షిక ఆఫ్‌టేక్ ఇప్పుడు 350 లక్షల టన్నులుగా ఉంది. ఖరీఫ్ పంట సాధారణంగా ఇన్వెంటరీలను పెంచుతుంది, ఈ సంవత్సరం, నైరుతి రుతుపవనాలు అస్థిరంగా ఉండటం వల్ల వరి ఉత్పత్తిపై సందేహాలు మరియు దాని బఫర్‌లను తిరిగి నింపే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సామర్థ్యంపై సందేహాలు ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థకు సరిపడా నిల్వలు ఉంచుకోవాల్సిన అవసరాన్ని పేర్కొంటూ ఈ జూన్‌లో ఎఫ్‌సిఐ రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం అమ్మకాలను నిలిపివేసినందున, ఇథనాల్ సరఫరాను కూడా నిలిపివేయడం న్యాయంగా కనిపిస్తోంది. ఇథనాల్ డిస్టిలరీలకు మొక్కజొన్నను ఉపయోగించవచ్చా అని కేంద్రం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ నిజంగా కావలసింది ధాన్యం-ఆధారిత ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్‌పై పూర్తిగా పునరాలోచించడం. 2021లో నీతి ఆయోగ్ నిపుణుల కమిటీ నివేదికలో ధాన్యం-ఆధారిత ఇథనాల్ మిశ్రమం యొక్క ఆలోచనను నిర్దేశించారు. 20 శాతం పెట్రోలు కలపడం లక్ష్యాన్ని చేరుకోవడానికి, భారతదేశానికి 1,016 కోట్ల లీటర్ల ఇథనాల్ అవసరమవుతుందని లెక్కించింది. చక్కెర పరిశ్రమ సంవత్సరానికి 684 కోట్ల లీటర్లు మాత్రమే ఉత్పత్తి చేయగలదు కాబట్టి, దెబ్బతిన్న ఆహారధాన్యాలు, వంట అవశేషాలు, మొక్కజొన్న మరియు ఎఫ్‌సిఐతో మిగులు బియ్యం వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించి, అన్నింటికీ 165 లక్షల టన్నుల ధాన్యాలు అవసరమని సూచించారు. దెబ్బతిన్న ధాన్యం లభ్యత కేవలం 40 లక్షల టన్నులకు చేరుకోవడంతో, ఎఫ్‌సిఐ వద్ద ఉన్న 'మిగులు' బియ్యం నిల్వల మళ్లింపుపై అంచనా ఎక్కువగా ఉంది. కానీ ఫుడ్ కార్పొరేషన్ సంవత్సరానికి 309 లక్షల టన్నుల మిగులు బియ్యం స్టాక్‌ను తీసుకువెళుతుందనే ఆశావాద ఊహ, వర్షాకాలం పేలవంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోళ్లను తగ్గించడం లేదా సంక్షేమ పథకాలకు అధిక సరఫరాలు వంటి ఆకస్మిక పరిస్థితులలో కారకంగా కనిపించడం లేదు. ఇథనాల్‌కు మిగులు బియ్యం మార్గం ప్రైవేట్ డిస్టిలరీలకు డబుల్-సైడెడ్ స్టేట్ సబ్సిడీ ద్వారా కూడా ఆసరాగా ఉంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఎఫ్ సిఐ ఇథనాల్ తయారీదారులకు ?20 కేజీ తగ్గింపు ధరకు బియ్యాన్ని సరఫరా చేస్తుంది, దాని బహిరంగ మార్కెట్ విక్రయ ధర (?30 / కేజీ) మరియు సేకరణ మరియు నిల్వ ధర (?39/కేజీ) రెండింటికీ నష్టాన్ని కలిగిస్తుంది. ) ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఈ ఇథనాల్‌ను ఎత్తివేయడం ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చిప్ చేస్తున్నాయి. జనాభా స్థాయిలో పోషకాహారలోపం పేదరికం కారణంగా, ఇథనాల్ మిళితం లక్ష్యాలకు అనుగుణంగా ఇటువంటి విధాన వైకల్యాలకు నైతిక లేదా ఆర్థిక సమర్థనను కనుగొనడం కష్టం. మొక్కజొన్న లేదా మరేదైనా ఆహార పంటకు పివోటింగ్ కాకుండా, ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి ఆహార వ్యర్థాలు మరియు వంట అవశేషాలను ఉపయోగించే 2జి మార్గాన్ని పెంచడానికి కేంద్రం చూడాలి. అటువంటి మూలాధారాల నుండి ఫీడ్‌స్టాక్ పరిమితంగా ఉన్నట్లయితే, బ్లెండింగ్ లక్ష్యాలను తగ్గించాలి. అస్థిరమైన వాతావరణ నమూనాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తమ ఆహార సామాగ్రిని కాపాడుకోవడానికి బలవంతం చేస్తున్నందున, భారతదేశం కూడా ఆకుపచ్చ ఇంధనం కంటే ఆహార భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

# ఏకపక్ష పార్లమెంట్..!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం తన ఏకరూప-కార్పొరేట్ ఎజెండాకు మరింత పదును పెట్టి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మంటకలిపింది. పార్లమెంట్ సమావేశాలు జులై 20న ప్రారంభమై శుక్రవారంతో ముగిశాయి. జనాన్ని భక్షించే, అవస్థలపాల్జేసే, ఇంకా ఇంకా సహజ వనరుల దోపిడీకి ఆస్కారం కలిగించే బిల్లులను ఆమోదింపజేసుకుకోడానికి, ప్రతిపాదించడానికి పార్లమెంట్‌ను మోడీ ప్రభుత్వం ఒక సాధనంగా వాడుకుంది. ఏడెమిది మాసాల్లో సార్వత్రిక ఎన్నికలుండగా ఇప్పుడూ ప్రజల కంటే మతతత్వ-కార్పొరేట్ కార్యాచరణకే నడుంకట్టింది. ఇదే తన అసలు సిసలైన ఎజెండా అని అరమరికలు లేకుండా స్పష్టం చేసింది. ఎగువ, దిగువ సభలు కలిపి 21 బిల్లులు ఈ సమావేశాల్లో ఆమోదం పొందాయి. చట్టరూపం దాల్చిన వాటిలో అత్యంత దుర్మార్గమైనవి అటవీ (సంరక్షణ) చట్టం, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం. ప్రజలతో పర్యావరణంతో సంబంధం లేకుండా ప్రైవేటు పెట్టుబడిదారులు జాతీయ వనరులను దోచుకోడానికి, అడవులపై ఆధారపడ్డ ఆదివాసీల, ఇతర పేదల భూములు లాక్కోడానికి ఈ చట్టాలు బాగా ఉపకరిస్తాయి.



1980 నాటి అటవీ చట్టం ప్రధానోద్దేశం నిర్లక్ష్యపూరిత దోపిడీ నుంచి అడవులను రక్షించడం. 2006లో తెచ్చిన అటవీ హక్కుల చట్టంలో గిరిజనులు, ఇతర సంప్రదాయ అటవీ వాసులకు భూములపై హక్కులు కల్పించేందుకు కొన్ని మినహాయింపులు ఇచ్చారు. ప్రస్తుత చట్టంలో రోడ్లు, మౌలిక సదుపాయాల, వంటి వాటికి అటవీ భూములను స్వేచ్ఛగా తీసుకొనే వెసులుబాటు కల్పించారు. పర్యావరణానికి హాని తలపెట్టి నిరంతర మైనింగ్‌ల ద్వారా వనరులను దోచుకోడానికి వీలుగా సవరణలు చేశారు. బిల్లుల ఆమోదానికి ఏ విధంగా బుల్డోజ్ చేశారంటే కనీసం అటవీ, పర్యావరణ అంశాలపై పరిశీలనకు ఉన్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి బిల్లులపై కనీస సమాచారం ఇవ్వకుండా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని కమిటీ ఛైర్మన్ జైరాంరమేష్ చెప్పారు. తాను ఛైర్మన్ పదవిలో ఉండనని ప్రకటించారు. మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ నిబంధనలను, సంప్రదాయాలను తుంగలో తొక్కుతోందనడానికి ఈ దృష్టాంతం తిరుగులేని ఉదాహరణ. ఢిల్లీ ప్రభుత్వ పాలనపై కేంద్ర పెత్తనానికి ఉద్దేశించిన ఢిల్లీ సర్వీస్ బిల్లు సమాఖ్య వ్యవస్థపై మోడీ సర్కారు చేసిన దాడి. డేటా ప్రొటెక్షన్ బిల్లు పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుంది. మల్టీ కోపరేటివ్ సొసైటీల బిల్లు రాష్ట్రాల పరిధిలోని సహకార వ్యవస్థపై కేంద్రం పెత్తనం చేయడానికి ఉద్దేశించినది. బిల్లుల్లో చాలా మట్టుకు మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. అంతా ఏకపక్షం.

మోడీ సర్కారు తీసుకొచ్చిన మరో దుర్మార్గమైన బిల్లు కేంద్ర ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్, సభ్యుల నియామకాలకు సంబంధించినది. పార్లమెంట్ చట్టం చేసే వరకు ఎంపిక కమిటీలో ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ (సిజెఐ) ఉండాలని రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. బిల్లులో ఎంపిక కమిటీ నుంచి సిజెఐని ప్రభుత్వం తొలగించింది. కమిటీలో ప్రధాని నామినేట్ చేసిన కేబినెట్ మినిస్టర్‌ను చేర్చింది. ఇసిపై పెత్తనానికే ఈ బిల్లు. అంతేకాదు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానే మూడు కొత్త కోడ్‌లు, సిఆర్‌పిసి పేరును భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం, ఐపిసి పేరును భారతీయ న్యాయ సంహితగా మార్పు, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పేరును భారతీయ సాక్ష్యాధారాల చట్టంగా మార్చేందుకు చివరి రోజు మూడు బిల్లులు తీసుకొచ్చింది.. రాజద్రోహం అనే పదాన్ని తీసేసి అంతకంటే క్రూరమైన నిబంధనలను జోడించింది. చట్టాలకు హిందీపేర్లు పెట్టడం ఏకరూప సిద్ధాంత అమలులో భాగం. ఆ ముసుగులో పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే, అణచివేతను పెంచే చట్టాలు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని స్పష్టం చేస్తుంది. రాజ్యసభలో ఆప్ ఎంపి, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత సస్పెన్షన్ బిజెపి అసహనానికి నిదర్శనం. మణిపూర్‌పై అవిశ్వాస తీర్మానం, ఢిల్లీ బిల్లుపై, ఇంకా ఇతర అంశాలపై ప్రతిపక్ష 'ఇండియా' మోడీ ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పోయించడం కొత్త పరిణామం. బిజెపి ఓటమే లక్ష్యంగా 'ఇండియా' కార్యాచరణ బలోపేతం కావాలి. ఇదే ప్రజల ఆకాంక్ష.

## 27న శ్రీకాళహస్తిలో జరుగు సీఐటీయూ ఆటో కార్మిక సంఘం, జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి




తిరుపతి జిల్లా, పాకాల ఆగస్టు 15 (ప్రజాపాలన న్యూస్) ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 27 న శ్రీకాళహస్తిలో జరుగుతుందని, ఈ మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు తంజావూరు మురళి, సీఐటీయూ జిల్లా నాయకులు మధుసూధనరావ్ లు కోరార్రు. పాకాల మండలం, దామలచెరువు లో మంగళవారం ఆటో యూనియన్ జిల్లా కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 27 న శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద, సీఐటీయూ కార్యాలయంలో సభ జరుగుతుందని సభకు ముఖ్య అతిథిగా ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రాధాన కార్యదర్శి మూజుఫర్ అహమద్, నెల్లూరు జిల్లా కార్యదర్శి సురేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి జి బాలసుబ్రమణ్యం, కె మురళి హాజరావుతారని ఈ కార్యక్రమంలో పాకాల దామలచెరువుకు చెందిన ఆటో వర్కస్ యూనియన్ నాయకులు రాజు, దేవేందిర, బాబు, వేణు, చంద్ర, రహంతుల్లా, అన్వర్, కాదర్ భాష, నాగరాజు తదితరులు పాల్కొన్నారు జిల్లా నలుములులనుండి ప్రతి డ్రైవర్ హాజరై మహాసభను జయప్రధం చేయాలని కోరారు.

## లాల్ జాన్ భాష వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టిడిపి నేతలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత నేత, సీనియర్ నాయకులు లాల్ జాన్ భాష గారి వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేల్పుల సింహాద్రి, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు పూదోట సునీల్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధులు రాపర్ల జగ్గారావు, ఏ వి ఆర్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, లీగల్ సెల్ అధ్యక్షులు చంద్రా ఆంజనేయులు, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు బాలరాజు, పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్, ప్రధాన కార్యదర్శి గూడూరి శేఖర్, నాయకులు మన్నాన్ షరీఫ్, రఫీ, అత్తులూరి సుబ్బారావు, కనుమూరి లక్ష్మి, పంగులూరి ఆంజనేయలు, అబ్బూరి ఏడుకొండలు, గోనుగుంట్ల శ్రీను, యువ నాయకులు ఉమర్, జి.పి కుమార్, నాగ సుధీర్, ఖలీల్, మాబు, సాయి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిలాని మాలిక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. మేర్లపాక గ్రామ పంచాయతీలో పుష్ప స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం. పుష్పత్ స్టిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహాయ సహకారంతో ఎంజిఎం హాస్పిటల్స్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి చే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి ఆదేశానుసారం పుష్పిత్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ బలరాం రెడ్డి గారు సానుకూలంగా స్పందించి మేర్లపాక గ్రామానికి డ్రైనేజీ నిర్మించుటకు గాను 15 లక్షలు రూపాయలను డ్రైనేజీ వ్యవస్థకు వెచ్చించి ఎనలేని సహాయ సహకారాలు అందించారు. పుష్ప స్టిల్స్ యాజమాన్యం సీఈవో బలరాం రెడ్డి, వివేకానంద రెడ్డి, పిఓ సాగర్, శరత్ రెడ్డి, వేణుగోపాల్, సాహు మొదలగు యాజమాన్యం వారు పాల్గొని ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకుగాను మేర్లపాక గ్రామ ప్రజలు పుష్పిత్ స్టీల్స్ యాజమాన్యానికి గ్రామ ప్రజలు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని కంపెనీ వారికి ధన్యవాదములు తెలియజేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి నేతలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్ట 15 (ప్రజాపాలన ప్రతినిధి.)పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ బాబు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు జాతీయ జెండా ఆవిష్కరంచి, మహాత్మా గాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే వైసిపి ని ఇంటికి పంపి, తిరిగి టిడిపి ని అధికారం లోకి తీసుకు రావాలన్నారు. భారతదేశం అంతా ప్రతిఫలాలు, ప్రతి పేద వాడికి అందాలని, సామాన్యక అసమర్థత తొలగి పోవాలని, పేదరిక నిర్మూలన జరగాలని, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ని, ప్రజాస్వామ్య విలువలని కాపాడాలని మన పెద్దలు ఎన్నో బలిదానాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చారని అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో స్వేచ్ఛ హక్కు లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, స్వేచ్ఛ ని అణగదొక్కుతున్నారన్నారు. రాజ్యరంగాని కాపాడాల్సిన ఈ వైసిపి ప్రభుత్వమే దుర్మార్గాలకు ఒడికడతా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ఓట్లు వేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని, హక్కుల్ని కాపాడమని ప్రజలు గెలిపిస్తే, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వైసిపి ప్రభుత్వం దుర్వినియోగం చేసుకున్నారన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడినటువంటి చంద్రబాబు నాయుడు పైనే చిత్తూరు లోని అంగలూరు లో అతి కిరాతకంగా దాడులకు తెగబడి, పైగా తిరిగి అతని పైనే కేసులు నవోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి మేలు జరగాలని ప్రాజెక్ట్ ల సందర్శనకు వెళ్తున్న దాడులు చేస్తున్నారని, అలాగే పల్నాడు జిల్లా లో అనేక మంది ముస్లిం, మైనారిటీ ల పై, దళితుల పై, బీసీ ల పై అక్రమ కేసులు పెట్టి, హత్యలు , దాడులకు పాల్పడుతూన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన బ్రిటిష్ పాలన కంటే దుర్మార్గంగా ఉందని, బ్రిటిష్ పాలనలో ఇన్ని అరాచకాలు, తప్పుడు కేసులు లేవన్నారు. వాక్ స్వతంత్రం, భావ స్వతంత్రం లేకుండా పోయిందన్నారు. ప్రజలు ఆనాడు బ్రిటిష్ వాళ్ళ పాలనలో బ్రిటిష్ వాళ్ళ మీద పోరాడిన స్వాతంత్ర్య స్ఫూర్తి తోటి, ఈనాడు వైసిపి ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి పారదోలాలన్నారు. అప్పుడే ఈ రాష్ట్రం లో ప్రజలు ఆశించిన స్వతంత్రం, సమరయోధులు ఆశించిన ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. మళ్ళీ రాజ్యాంగాన్ని అమలు జరగాలంటే, ప్రజాస్వామ్య విలువలను, ప్రజలకు రాజ్యాంగం ఇచ్చి హక్కులను కాపాడాలంటే తిరిగి చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అవుతేనే జరిగిద్దన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను అణచివేస్తున్నారని, ఈ రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే వైసిపి ని ఇంటికి పంపి, తిరిగి టిడిపి ని అధికారం లోకి తీసుకురావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేల్పుల సింహాద్రి, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు పూదోట సునీల్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధులు రాపర్ల జగ్గారావు, కి ఏ వి ఆర్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, లీగల్ సెల్ అధ్యక్షులు చంద్రా ఆంజనేయులు, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు బాలరాజు, పట్టణ అధ్యక్షులు కడియాల రవేష్, ప్రధాన కార్యదర్శి గూడూరి శేఖర్, నాయకులు మన్నాన్ షరీఫ్, రఫీ, అత్తులూరి సుబ్బారావు, కనుమూరి లక్ష్మి, పంగులూరి ఆంజనేయలు, అబ్బూరి ఏడుకొండలు, గోనుగుంట్ల శ్రీను, యువ నాయకులు ఉమర్, జి.పి కుమార్, నాగ సుధీర్, ఖలీల్, మాబు, సాయి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిలాని మాలిక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## దేశం మనకేమిచ్చిందని ఆలోచించకుండా దేశానికి మనం ఏమి చేశామని ప్రతి ఒక్కరు ఆలోచించాలి

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి.)దేశం మనకేమిచ్చిందని ఆలోచించకుండా దేశానికి మనం ఏమి చేశామని ప్రతి ఒక్కరు ఆలోచించాలని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆగస్టు 15న ఘనంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అతిధిగా హాజరయ్యారు. సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగరవేసి వందనాలు చేసిన డా.గోపిరెడ్డి . అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయల వద్ద ఉద్యోగులు, పోలీసు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అలానే విద్యార్థిని విద్యార్థులకు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు.. అనంతరం సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో (స్టేడియం) నిర్వహించిన నవరత్నాలు మరియు ప్రభుత్వ పథకాల పై వివిధ శాఖల శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ప్రదర్శన, ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలును పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు మరియు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు మరియు గౌరవ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగం చేసిన ఎందరో మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించి భరత జాతి గర్వపడేలా దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశం మనకేమిచ్చిందని ఆలోచించకుండా దేశానికి మనం ఏమి చేశామని ఒక మంచి ఆలోచనతో దేశ పౌరులుగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. బ్రిటిష్ దాస్యశృంఖరాల నుంచి విముక్తి కావడమే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు కాదని, అట్టడగు వర్గాలు అందరూ అభివృద్ధి చెందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు , ఎంపీపీలు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు %ు% గ్రామ ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్ట 15 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసరావుపేట డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భము గా అలెగ్జాండర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీజీ, నెహ్రూజి నాయకత్వములో పోరాటము చేసి బ్రిటీష్ వారిని పారద్రోలి స్వతంత్రం సాడించినారుఅని అనంతరం కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పరిపాలించి ఇండియా నీ అన్ని రంగాలలో ప్రపంచంలో గొప్ప పేరు తెచ్చుకునేల చేసినది , 50 సంవత్సరాలు కాంగ్రెస్ దేశాన్ని పాలించి ప్రపంచ దేశాల స్థాయికి తీసుకెళితే బీజేపీ మోడీ నాయకత్వములో ఈ పది సంవత్సరాల కాలంలో దేశాన్ని అన్ని రంగాలలో వెనుకబడే విదంగా చేసినది. మరలా దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఎన్నుకొన వలసిన పరిస్థితులు అనివార్యమని మత పరముగా దేశాన్ని ముక్కలు చేస్తున్న బీజేపీనీ వదిలించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఉద్యమము చేపట్టాలని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి సహకరించి రాహూల్ గాంధీ ని ప్రధాన మంత్రిగా చేయాలి అని లేకపోతే దేశములోని పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బంది పడతారని కాబట్టి అందరూ ముందుండి కాంగ్రెసు పార్టీనీ నడిపించాలని కోరాడమైనది. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆర్.శ్రీను,జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.ఎం. బాషా, పిసిసి డెలిగేట్స్ సీదా కృష్ణ,స్వర్ణ శ్రీను,విజయలక్ష్మి, జెనరల్ సెక్రటరీ నిమ్మకాయల బాజీ,లీగల్ సెల్ పి.కోటేశ్వరరావు, మాబ్ జానీ, పూర్ణ,ఇమ్మానుఎలు విజయ శ్రీ,భాష పీర్, నాగేంద్ర,రమేష్ ,రవి కిషోర్ ప్రేమ్, తిరుపతి ,నాగుర్,పి .రమేష్, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ రాగంపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజక వర్గం గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండేపల్లి మండల అధ్యక్షులు కందుల చిట్టిబాబు ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి జండా వందనం నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు జాతీయ గీతాలు ఆలకించారు. పిల్లలకూ స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు . సందర్భంగా కందుల చిట్టిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా మంచి ఆహ్లాదకర వాతావరణంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామని పిల్లల జాతీయ గీతాలతో కార్యకర్తల సమక్షంలో జండా ఎగరేయడం ఆనందంగా ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు కృషి చేశారని వారికి మనం ఎప్పుడూ రుణపడి ఉండాలని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులతో భావి భారత పౌరులుగా తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల బాబ్జి గారు స్కూలుకు పింటర్ బహుకరణ చేస్తానని తెలియజేశారు. ఉండవీల్లి వరప్రసాద్, సెక్రటరీ తరంగిణి, ఎంపీటీసీ రేఖ నూకరాజు, వార్డ్ మెంబర్ రేఖ వీరబాబు, బుద్దాల శ్రీను, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది, అంగన్వావాడీ టీచర్ జగదీశ్వరి, ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రెడ్డికి ఘన స్వాగతం పలికిన సర్పంచ్ గంగాధర్



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మేర్లపాక గ్రామానికి విచ్చేసిన శ్రీకాళహస్తిఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డికి సర్పంచ్ గంగాధర్ మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మేర్లపాక గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రైనేజీ వ్యవస్థకు అయ్యే మొత్తం ఖర్చును పుష్పత్తి స్టిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు 15 లక్షల రూపాయలను వెచ్చించి డ్రైనేజీ నిర్మాణానికి సహాయపడిన స్టిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బలరాం రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. పవిత్ర రెడ్డి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో కూడా పాల్గొని పాఠశాల పిల్లలతో మాటామంతి కలిపి గ్రామ ప్రజలతో సంతోషంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో హరి రెడ్డి గోపిరెడ్డి సివి రమణ శంకరయ్య, రవీందర్ నాయుడు మరియు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కారంపూడి ఎంపిపి, జడ్పీటీసీ, ఎంపిడిఓ, తహసీల్దార్



కారంపూడి.. ప్రజాపాలన.. ప్రతినిధి.. మహనీయుల ఆశయసాధనకు మనందరం కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంపిపి మేకల. శారదశ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ జి. శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కారంపూడి మండలంలో ఎంతో వైభవంగా జరిగాయి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి పలు సచివాలయలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర పోరాటంలో మహనీయులు చేసిన పోరాటాల ఫలితంతోనే నేడు స్వతంత్రాన్ని అనుభవిస్తున్నామని వారు చేసిన సేవలు మరువలేనివని వారు అన్నారు. భారతీయులుగా పుట్టినందుకు మనమందరం గర్వపడాలని స్వాతంత్ర సంగ్రామంలో ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం కోసం పోరాడరని వారిని స్వాతంత్ర దినోత్సవం రోజున గుర్తు చేసుకోవటం ఎంతో అభినందనీ యమని అమరవీరులను స్మరించుకోవటం భారతీయులుగా మన బాధ్యత అని వారు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, జడ్పీటీసీ షఫీ ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్ ను పంపిణి చేయటం జరిగింది. జిల్లా పరిషత్ హై స్కూల్ లో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఆతుకూరి. గోపి, ప్రధానఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కారంపూడిలోని పి. హెచ్ సి వైద్యశాలలో డాక్టర్ దుర్గరావు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ. ఈ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీచక్ర సిమెంట్స్ ఆధ్వర్యంలో శ్రీచక్ర జి.ఎం సైదిరెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెయిన్ బో, వివేకానంద, అక్షర పాఠశాలలలో స్వాతంత్ర వేడుకలు జరిగాయి. కారంపూడి 2 సచివాలయంలో సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. డి. ఆర్. డి. ఏ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ క్రాంతి పథకంలో పనిచేసే యనిమేటర్లు, ఉద్యోగులు తమతమ ఇళ్ల పై జాతీయ జెండాను ఎగరవేసారు. పేటసన్నేగండ్లలో గ్రామసర్పంచ్ జవ్వాజి. నాగేంద్రం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆమె జాతీయజెండాను ఆవిష్కరించారు. ఒప్పిచర్ల గ్రామంలో సర్పంచ్ ఇరిగిడిండ్ల. రమణ ఆధ్వర్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మిరియాల గ్రామంలో సర్పంచ్ బత్తిన. ఏడుకొండలు, ఉపసర్పంచ్ దారెడ్డి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పేదకొద మగుండ్ల, చినకొదమగుండ్ల, గాదెవారిపల్లి, కాచవరం మండలంలోని పలు గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సత్యప్రసాద్, కారంపూడి పంచాయతీ కార్యదర్శి కాసిన్యనాయక్, బొమ్మిన. అల్లయ్య, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపి గుండెబోయిన. అమృతలక్ష్మి, పాతూరి. రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఏసోబు, షేక్. అక్బర్, పంచాయతీ ఉపసర్పంచ్ సురే. అంకారావు, కొంగర. సుబ్రహ్మణ్యం, కొమ్ము. చంద్రశేఖర్, సురే. సుబ్రహ్మణ్యం, భావిరిశెట్టి. రామారావు, చితిరాల. కోటేశ్వరరావు,కోమెర. పిచ్చయ్య , పేటసన్నేగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి. పూర్ణయ్య, ఉన్నం. గిరి, పంచాయతీ వార్డు సభ్యులు కోరే. సత్యం, కిల్లా. కాశీ, మస్తాన్, ఏఎన్ఎం లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ప్రగతిలో పెనుమార్పు: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



ఎమ్మెల్యే చేతులమీదుగా రూ. 20 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ

విజయవాడ: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో నియోజకవర్గంలో పెనుమార్పు వచ్చిందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 61వ డివిజన్ శాంతినగర్లో రూ. 20 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి సోమవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. చంద్రబాబు పాలనలో డివిజన్లో జరిగిన అభివృద్ధి శూన్యమని మల్లాది విష్ణు విమర్శించారు. ఫలితంగా చిన్నపాటి వర్షానికి కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని గుర్తుచేశారు. గత పాలకులకు గాళ్ల వెంకయ్య కాలనీ, ఎలక్ట్రిసిటీ కాలనీ వంటి ప్రాంతాలు ఉన్నట్లు కూడా తెలియదని ఎద్దేవా చేశారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గత నాలుగేళ్లలో డివిజన్లో రూ.13.15 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు.. పాయకాపురం చెరువు పార్కును రూ. 3.71 కోట్లతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈ(ఇంజనీరింగ్) అరుణ్ కుమార్, నాయకులు ఉమ్మడి వెంకట్రావు, నాళం బాబు, ఎస్.కోటేశ్వరరావు, ఆర్.ఎస్.నాయుడు, స్థానికులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



సత్తెనపల్లి ప్రజాపాలన :77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన జనసేన నాయకులుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మనకు ఈనాటి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అని ఆ మహనీయుల త్యాగాలను సదా స్మరిస్తూ ఉండాలి అని నాయకులు అన్నారులిఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, పట్టణ నాయకులు రాడ్లు శ్రీనివాసరావు, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు అంచుల అనేష కుమార్,కుడితిరి సిసింద్రీ, ఐలం ఆదినారాయణ,అండెం పుల్లారావు, గలబా మురళీ,పగడాల కిషోర్, రవికిరణ్,భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తిరుపతి జిల్లా, పాకాల ఆగస్టు 15 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలంలోని అన్ని ప్రభుత్వ ఆఫీసుల యందు ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. స్థానిక మండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు ఎంపీపీ పి.లోకనాథం మరియు జడ్పిటిసి నంగా పద్మజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఎంపీపీ, జడ్పిటిసి మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి వాళ్ల అరాచకత్వం, అమానుషం నుంచి ప్రజలకు స్వేచ్ఛ విముక్తి చేయడం కోసం ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు త్యాగఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, ఎంఈఓ బాబ్జి సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మండల రెవెన్యూ ఆఫీసు నందు ఎమ్మార్వో కె.భాగ్యలక్ష్మి, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ బి.ఓబులేసు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా పాకాల మండలంలోని అన్ని గ్రామా సచివాలయాల నందు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి . ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల సర్పంచులు, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## కృష్ణునిపాలెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గోకవరం ఆగస్టు 15 ప్రజా పాలన: గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామపంచాయతీలో కొత్త కృష్ణునిపాలెం(రామ్మూర్తిపేట)లో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల సర్పంచ్ ల సమైక్య మాజీ అధ్యక్షులు కన్నబాబు చేతుల మీదుగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. కొత్త కృష్ణునిపాలెం గ్రామంలో 1997వ సంవత్సరం నుండి జెండా వందనం కార్యక్రమం ప్రారంభించి ఈరోజు వరకు నిర్వర్గంగా కొనసాగిస్తున్న గ్రామస్తులకు, తోటి నాయకులకు 77వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని కులమతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా జెండా వందనం పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకు రావడం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారని, ఆ త్యాగమూర్తుల పోరాట ఫలితంగా ఈరోజు మనమందరం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని కన్నబాబు అన్నారు. గవర్నమెంట్ కార్యాలయాలలో , విద్యాలయాలలో ,పార్టీ ఆఫీసులలో, కార్మిక సంఘాలలో జెండా వందనం యధావిధిగా జరపడం మనందరికీ తెలిసిన విషయమేనని కానీ చిన్న గ్రామంలో ఇంత బాధ్యతగా చేయడం గొప్ప విషయం అని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల విలువను తెలుసుకుని జాతీయ జెండా పతాక గౌరవాన్ని పెంపొందించిన గ్రామస్తులను మరొకసారి అభినందిస్తున్నారని కన్నబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి బుల్లి కృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్దా చంటి, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ గ్రామపార్టీ అధ్యక్షులు కొంగరపు రాజు, జగ్గంపేట నియోజవర్గ యువత అధికార ప్రతినిధి మండిగ గంగాధర్, వార్డు మెంబర్ మండిగ శ్రీనివాస్, ఎంపీ యుపి స్కూల్ చైర్మన్ బోలగుండ రాజారెడ్డి, సిద్ధ సురేష్, జల్లేపల్లి వాసు, అమరా దొర , దొమ్మేటి శ్రీను, మలిరెడ్డి రామచంద్రం,దిబ్బ శ్రీను, మండిగ కోదండ, యాళ్ల రాజు,మాకరపు శ్రీను,గరుగుబెల్లి అభిషేక్,శ్రీకాకుళపు మహేష్,యాళ్ల సురేష్,ముగడ. వీరబాబు ,తలాటి శివ, అడ్డాల బాపనమ్మ,చీకు శంకర్రావు,కొంగరపు పెదబాపిరాజు(నాని),ఉరుం సతీష్,తెలుగు పాపారావు, కొంగరపు అప్పారావు(రవి), కక్కు రాము, తెలుగు సురేష్, కడితి నాగశివ, గునిపే రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిది



కారంపూడి...ఆగస్ట్15...ప్రజాపాలన.. ప్రతినిధి. :స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిది అని కారంపూడి ఎస్.ఐ ఎం. రామాంజనేయులు అన్నారు. స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ రామాంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలితమే మనకు స్వాతంత్రమని స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవలసిన బాధ్యత మనందరి పై ఉందని అయన అన్నారు. మహనీయులు స్వాతంత్ర సమరయోధులు పింగళి. వెంకయ్య జాతీయ జెండాను రూపొందించి నేటికీ 77 వసంతాలు అయిందని అయన అన్నారు. నేటి యువత మహనీయుల ఆశయ సాధన కు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అయన అన్నారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటానికి ఎస్. ఐ రామాంజనేయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని అలపించి పోలీస్ సిబ్బందితో కలసి జాతీయపతకానికి గౌరవవందనం కార్యక్రమన్ని చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి స్టేషన్ ఏఎస్ఐలు శేఖర్ , కే. ఎస్. ఎన్ ప్రసాద్ , కోటిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు,మరియ దాసు, రైటర్ కిరణ్, పి. సి లు పోతురాజు, రమేష్, వెంకటరావు, ఈశ్వర్, జానీ కరీముల్లా, ఆంజనేయులు, శివకుమారి, కళ్యాణి, హెూంగార్డ్ బ్రహ్మారెడ్డి, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో యువత పోరాడాలి



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి: స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో.. యువత ప్రజా సమస్యలపై పోరాడాలని టిడిపి నేత లికదిరికోట ఆదెన్నలి పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సీ కాలనీ నందు ఎం.బి. చర్చి దగ్గర యూత్ సభ్యులు 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందెపోగు రామన్న అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు కదిరికోట అదెన్న ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత దేశభక్తిని పెంపొందించుకొని జాతి సమైక్యతకు, సమగ్ర అభివృద్ధికి మతసామరస్యతకు పాటుపడి ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు. ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించి రవి అస్తమించని సామ్రాజ్యం నుంచి భారతీయులకు విముక్తి కలిగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోజా ఆర్ట్స్ ఉసేని, సప్లయర్స్ బంగారప్ప, దర్జీ మోషన్న, అల్వాల ప్రసాద్, యస్.సాల్మన్,శంకర్, జగతాప్ జయ పాల్, కదిరికోట ప్రభు దాసు, కూలూరు మోషన్న, బొంబాయి మోజేష్, జాలవాడి ఏసన్న, మద్రి లక్ష్మన్న,శాంతి, మహేష్, వినయ్,చరణ్ తేజ, వీరేష్ పాల్గొన్నారు.

## త్యాగధనుల పోరాట ఫలితమే మన స్వాతంత్రం..



గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్రాన్ని సాధించేందుకు ఎంతోమంది త్యాగం చేశారని అలాంటి త్యాగదనుల పోరాట ఫలితమే మనకు స్వాతంత్రం సిద్ధించిందని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వి. జయనాగేశ్వర్రెడ్డి 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం గోనెగండ్ల మండలం లోని ఎర్రబాడు గ్రామంలో నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మన ఈ స్వాతంత్ర్య భారతదేశం. మన భవిష్యత్తు కోసం మాతృభూమి బానిస సంకెళ్ల తెంచేందుకు తమ జీవితాన్ని, ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన సమరయోధులకు సెల్యూట్ చేస్తూ, దేశ ప్రజలందరికీ 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు




పల్నాడు జిల్లా కారంపూడి మండలం పేటసన్నీగండ్ల పోతురాజు గుట్ట బీసీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు, కాపీ రైటింగ్ బుక్స్, స్టేషనరీ కీట్స్, విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు సెక్రటరీ వెచ్చ ఉమామహేశ్వరరావు ట్రెజరర్ ఆతుకూరి భాస్కరరావు మాజీ వాసవి క్లబ్ ట్రెజరర్ గుండా నరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రాఘవరావు ఉపాధ్యాయులు పి శివశంకర్ ఎం శ్రీరాములు డి మహాలక్ష్మి ఎం విజయలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు




నరసాపురం, ఆగస్టు 15 (ప్రజా పాలన ప్రతినిధి) :77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఈ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ర్యాలీగా పాల్గొని పట్టణంలోని పలు వార్డులలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని వారి త్యాగాలను మనం నిత్యం స్మరించుకోవాలని వారి ఆశయ సాధనలో పాలుపంచుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు అంబటి అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడి కృష్ణవేణి, భారతి సురేష్, భారీ సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సౌభ్రాతృత్వ స్ఫూర్తితో దేశ ఖ్యాతిని ఇనుమడింప చేద్దాం



సత్తెనపల్లి :ప్రజాపాలన :స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను నేడు తరానికి తెలియజేద్దామని, సౌభ్రాతృత్వ స్ఫూర్తితో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేందుకు కృషి చేద్దామని మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు . మంగళవారం పట్టణంలోని వైయస్సార్ సిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వై స్సార్ సిపి పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి జాతీయ జెండా ను ఎగురువేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యర్రం మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలు ,మహాత్మా గాంధీ అహింసా ఆయుధ పోరాటం పటిమతో స్వాతంత్రం సిద్ధించిందన్నారు. అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు,తదితరులు ఉన్నారు.

## స్వతంత్రదినోత్సవమును ఘనంగా నిర్వహించిన ఆస్పరి బి యస్ పి నాయకులు



ఆస్పరి ప్రజాపాలన ప్రతినిధి :ఆస్పరి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మరమేష్ ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ 77వ స్వతంత్ర భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు నేటికీ స్వతంత్రం రాలేదని ఆరోజు తెల్ల దొరల నుంచి స్వాతంత్రం వచ్చింది నల్లదొరలు అయినటువంటి అగ్రవర్ణ పార్టీలకు చెందిన వారికి మాత్రమే స్వాతంత్రం వచ్చిందని ఆయన తెలిపారు నిజమైన స్వాతంత్రం బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రధానమంత్రి గా బెహన్జి కుమారి మాయావతి ని ప్రధాని చేసిన తర్వాతే రాజ్యాధికారం అనేది వస్తుందని అప్పటివరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చీకటి రోజులే ఉంటావని అలాంటి రోజులు దగ్గరలో ఉన్నాయని అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ రాక్షస పాలన అందుకు కేంద్రానికి నిదర్శనం మణిపూర్ సంఘటనని ఆంధ్ర ప్రదేశ్ లో కూడా వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళిత సామాజిక వర్గాలపై హత్యలు అత్యాచారాలు ఆగడాలు ఎక్కువయ్యావని ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి కార్యకర్తలు రామాంజనేయులు సుంకన్న చక్రాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుమీద గుంతలను మరమత్ చేయడంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం. కెవిపిఎస్, డివైఎఫ్ఐ



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఇసివి ఓవర్ బ్రిడ్జి పైన ఉన్నటువంటి రోడ్డు గుంతలను మరమత్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం విడాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి.తిక్కప్ప, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు యం. చిరంజీవి మాట్లాడుతూ కొన్ని నెలల నుండి రోడ్డుపై ఏర్పడినటువంటి గుంతలను మరమత్ చేయడంలో అధికారులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని, ఎందుకంటే ఎక్కువ వాహనాలు తిరుగుతున్నాయని, అయితే రోడ్డుమీద గుంతలు ఏర్పడి చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అని అన్నారు.శ్రావణమాసం ప్రారంభమవుతున్నాయి అయితే రోడ్డుపై గుంతలు ఉన్నటువంటి వాటిని ముఖ్యంగా ఇస్త్రీ క్రాస్ దగ్గర ఉన్నటువంటి బాట మారమ్మ గుడి దగ్గర నుండి కుప్పగల్ క్రాస్ వరకు వెంటనే రోడ్డును మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పట్ల ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం విడి వెంటనే రోడ్డు పై ఉన్నటువంటి గుంతలను మరమతు చేయాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలు



జగ్గయ్యపేట ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి: 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప ట్టణంలో మూవన్నల జెండాతో వాడవాడలా పట్టణ మంతా కలియతిరిగారు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగో పాల్ తాతయ్య ఆధ్వర్యంలో వారి ఇం టి వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి 16వ వా ర్డు చెరువు బజారులో వేముల శీను విగ్రహం వద్ద, రే ణుక అమ్మవారి గుడి వద్ద, 15వ వార్డు లో వార్డు కౌన్సిలర్ ఇర్రి నర సింహారావు ముగింపు అన్నా క్యాం టీన్ వద్ద జెండాను ఎగురవేయడం జరిగింది, ఈ కా ర్యక్రమంలో నెట్టెం శివరాం, శ్రీరామ్ సుబ్బారా వు,ఆ చంట సునీత, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వ ర్లు, యలమంచిలి రాఘువ, మైనేని రాధాకృష్ణ , వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగాల స్ఫూర్తి నింపుకొని జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదాం: మంత్రి ఆర్కే రోజా





మచిలీపట్నం కలెక్టరేట్: ఆగస్ట్ 15, ప్రజాపాలన :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీమతి ఆర్కే రోజా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ పి జాషువా, ప్రజాప్రతినిధు లతో కలసి ఇన్చార్జి మంత్రి జాతీయ జెండా ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరంపోలీన్ కవాతు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివరించారు. కుల మత ప్రాంతాల పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా నవరత్నాల పేరుతో ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు దేశమంతా మన రాష్ట్రం వైపే చూసే విధంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న రైతు భరోసా పి ఎం కిసాన్ క్రింద గత నాలుగేళ్లలో 1.51 లక్షల మంది రైతులకు 824.26 కోట్లు అందించినట్లు, వరుసగా 5వ ఏడాది జిల్లాలో 1.55 లక్షల మంది రైతులకు మొదటి విడత 116 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద జిల్లాలో 188 గ్రామ సచివాలయాల పరిధిలో 37.60 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 896 పనులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం కింద 2.52 లక్షల మందికి వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేశామన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కింద జిల్లాలో 1616.83 కోట్ల రూపాయలతో 89,824 గృహాలు మంజూరు చేయగా ఇందులో 84,783 గృహ నిర్మాణాలు మొదలుపెట్టి సుమారు 20,000 గృహాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందన్నారు అమ్మ ఒడి కార్యక్రమం కింద 2022-23 విద్య సంవత్సరంలో జిల్లాలో 1.29 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు 194.29 కోట్ల రూపాయలు వారి తల్లుల ఖాతాల్లో తమ చేసామన్నారు వృద్ధాప్యంలో అవ్వ తాతలకు ఆసరాగా వైయస్సార్ పింఛన్ కానుక కింద జిల్లాలో గత నాలుగెల్లుగా 2,611 కోట్ల రూపాయల పింఛన్లు మొత్తాన్ని అందించామన్నారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక, పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, అడిషనల్ ఆర్. శ్రీ హరి బాబు, డి ఆర్ ఓ ఎం. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలో జిల్లా నీటి యాజమాన్య సంస్థకు ప్రథమ బహుమతి లభించింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకుని మంగళవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా ఎస్పీ పి.జాషువాలతో కలసి ప్రదర్శనను తిలకించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ – వైయస్సార్ క్రాంతి పథం, జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్ష, డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలు తమ పథకాలకు సంబంధించిన వివరాలతో శకటాలను ప్రదర్శించాయి. జిల్లా నీటి యాజమాన్య సంస్థకు ప్రథమ బహుమతి లభించగా, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు ద్వితీయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు తృతీయ బహుమతి లభించింది. ఈ క్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కన్సోలేషన్ బహుమతి పొందింది.

## మాతృమూర్తి పేరు తో బాలికల ఆశ్రమ పాఠశాలకు గ్యాస్ స్టవ్ బహూకరించిన మద్దాల బ్రదర్స్




గోకవరం, ఆగస్టు 15 ప్రజా పాలనమాతృమూర్తి పేరు తో బాలయోగి గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలకు సీనియర్ పాత్రికేయ సోదరులు మద్దాల బ్రదర్స్ గ్యాస్ స్టవ్ ను బహూకరించారని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు . మండల కేంద్రమైన గోకవరం పంచాయతీ పరిధిలోని వీర్లంకపల్లి గ్రామంలో ఉన్న డాక్టర్ జి ఎం సి బాలయోగి వెలుగు బాలికల ఆశ్రమ పాఠశాల కు అతి పెద్ద గ్యాస్ స్టవ్ ను సీనియర్ పాత్రికేయులు మద్దాల బ్రదర్స్ మాతృమూర్తి దివంగత మద్దాల అమ్ములు పేరు మీద (జ్ఞాపకార్థం ) మనవరాలు మద్దాల హేమ తేజ అమృత (5వ తరగతి) చేతుల మీదుగా ఎం పి పి సుంకర శ్రీ వల్లీ వీరబాబు సమక్షంలో ప్రిన్సిపాల్ మంజూల వేణిరాణి కి గ్యాస్ స్టవ్ ను అందజేశారు . ఈ సందర్భంగా ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో తమ వంతు సాయం అందిస్తున్న మద్దాల బ్రదర్స్ మాతృమూర్తి మద్దాల అమ్ములు పేరుమీద సుమారు 600మంది విద్యార్థులు ఉపయోగపడే విధంగా అతి పెద్ద గ్యాస్ స్టవ్ ను స్వతంత్ర దినోత్సవం రోజున బాలికల ఆశ్రమ పాఠశాలకు అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజూల వేణిరాణి, కమిటీ ఛైర్పర్సన్ పెద్దే నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తోలేటిరమ్యశ్రీ ప్రసాద్, నరలశెట్టి గౌతమి దుర్గాప్రసాద్, ఉనుకూరి ఆశీరమ్మయేసురత్నం , కో ఆపన్స్ సభ్యులు షేక్ మీరాబాయి, నరలశెట్టి నర్సయ్య, మద్దాల తాతారావు, ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నందిగామ ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెం డా రెపరెపలాడి దేశభక్తిని చాటుకున్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ ఆవ రణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘ నంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్ పాల్గొని జెం డా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూస్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహ నీయులను స్మరించుకోవడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, వైయస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు

## బండారు ఆధ్వర్యంలో ఆగస్టు 15 వేడుకలు



నరసాపురం, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బండారు పటేల్ రాజా నాయుడు, పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాయపేటలోని మాధవనాయుడు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పటేల్ రాజా నాయుడు ఎగరవేసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. భాస్కర జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా బండారు పటేల్ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్రం ఎంతో మంది మహానుభావుల పుణ్యఫలమని భావి తరాలకు అటువంటి మహానుభావుల జీవిత చరిత్ర అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టు పండు, చాగంటి రాము, డా. శిరిగినీడి రమేష్, మాజీ ఎంపీటీసీ కొండేటి శ్రీనివాస్, మంద్రు హేమలత, ఏలూరి ప్రసాద్, చాగంటి సురేష్, చాగంటి మల్లికార్జున్, రెడ్డెం శ్రీనివాస్, నడిపూడి శ్రీను, ఆడిదెల డానియల్, గుబ్బల వీరస్వామి, చినిమిల్లి యుగంధర్, అంగాడి భాస్కరరావు, సుంకర శ్రీరామచంద్రమూర్తి, ఆదిమూలం రామకృష్ణ, కడలి హనుమంతు, వాతాడి కృష్ణ, అందే సత్యనారాయణ, బండారు ప్రసాద్, మోసుగంటి శేఖర్, దేవా చింతన్న, కవురు రంగ, కొల్లాటి హరికృష్ణ, పులపర్తి దత్తు, తిరుమాని సుబ్బు, గాడి శివ గౌరీ, కంకటాల కొండ, చామకూరి శ్రీను, పులపర్తి శ్రీధర్, గుబ్బల మహేష్, కొండవీటి వెంకటేశ్వర్రావు, గన్నాబత్తుల రాజారావు, సాలపు కొండ, కొణిదెల చిన్ని బెజవాడ రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువగళం రాష్ట్ర భవితను మార్చనున్న నవశకం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఆగస్ట్ 15 ప్రజా పాలన ప్రతినిధి నారా లో కేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర ఈ నెల19న వి జయవాడకు చేరుకోనున్న తరుణంలో నియోజకవ ర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా తరలి వె ళ్లాలని నాయ కులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు ఈ కార్యక్రమంలో భా గంగా పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మరియు పట్టణ తెదేపా కౌన్సిలర్లతో కలిసి సమావేశం నిర్వ హించారుగ్రామ గ్రామాన, వార్డులలో ప్రతి ఒకరు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారుఅం దరి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 150 అడుగుల జాతీయ జెండా స్తూప నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్రభుత్వవిప్ సామినేనిఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పట్టణ ప రిధిలోని శాంతినగర్ నేషనల్ హైవే సమీపంలో 150 అడుగులతో ఏర్పాటు చేయనున్న జాతీయ జెండా స్థూపా నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను శంకు స్థాపన నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జాతీయ రహదారికి సమీపంలో జగ్గయ్య పేటలో ఇంతటి భారీ జాతీయ జెండా స్తూపాన్ని ని ర్మించడం అభినందనీయమని తెలిపారు. ఇది నేష నల్ హైవే పై రాకపోకలు సాగించే వారికి పట్టణంలో ప్రవేశించే వారికి జగ్గయ్యపేట యొక్క ఔన్నత్యా న్ని, గొప్పతనాన్ని చాటే విధంగా ఈ భారీ జాతీయ పతా కం నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమా నులు ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెదేపా ఆధ్వర్యంలో జెండా పండుగ



నరసాపురం, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి) : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పలు కూడళ్ళలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో వెళ్లి జాతీయ జండాలు ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# ముంబయి వార్తలపై స్టార్ హీరో క్లారిటీ




తమిళ స్టార్ హీరో సూర్య గురించి మీడియాలో ఎప్పుడూ ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉంది. అయితే ఆయన గురించి వచ్చే వార్తలు కొన్ని పట్టించుకునేవిగా ఉండవు. కానీ ఇటీవల ఆయన ముంబయికి మకాం మార్చాడు అంటూ వస్తున్న వార్తలు మాత్రం ఆయన అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబంతో సహా సూర్య ముంబయి వెళ్లి పోయాడు అనే వార్తలు గత కొన్ని రోజులుగా వస్తున్నాయి. మీడియాలో వస్తున్న వార్తలకు సూర్య స్పందించలేదు. కానీ తాజాగా సూర్య ఫ్యాన్స్ మీట్ లో పాల్గొన్నాడు. ఫ్యాన్స్ తో చిట్ చాట్ సందర్భంగా ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఒక అభిమాని మాట్లాడుతూ మీరు ముంబయి మకాం మార్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తల్లో నిజం ఎంత అన్నట్లుగా ప్రశ్నించడం జరిగింది. ఫ్యాన్ ప్రశ్నకు సూర్య స్పందిస్తూ.. ముంబయికి మకాం మార్చినట్లుగా వస్తున్న వార్తలు నిజం కాదని క్లారిటీ ఇచ్చాడు. తన ఇద్దరు పిల్లలు కూడా చదువు నిమిత్తం ముంబయిలో ఉంటున్నారు. అప్పుడప్పుడు వారిని చూడ్డానికి మేము వెళ్తున్నాం తప్ప మేము మొత్తం ముంబయికి మకాం మార్చలేదు అంటూ సూర్య అధికారికంగా పేర్కొన్నాడు. ఈ మధ్య కాలంలో సూర్య పాన్ ఇండియా రేంజ్ సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం శివ దర్శకత్వం లో కంగువ అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు తమిళ సినీ ఇండస్ట్రీ రికార్డులను బ్రేక్ చేయడం ఖాయం అన్నట్లుగా అంతా నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే వచ్చిన టైటిల్ టీజర్, పోస్టర్స్ ఇంకా ఇతర వీడియోలు సినిమా పై అంచనాలు ఆకాశానికి పెంచుతున్నాయి. ఈ సినిమా తో సూర్య పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు.

## యూఎస్ ని కమ్మేస్తున్న "సలార్" మేనియా.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా పాన్ ఇండియా మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్". మరి ఇది అయితే ఇండియన్ సినిమా నుంచి వరల్డ్ వైడ్ గా ఓ బిగ్గెస్ట్ రిలీజ్ కి వెళ్లబోతుండగా ఈ చిత్రం ఓవర్సీస్ రిలీజ్ పై యూఎస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా వారు క్రేజీ అప్డేట్ ని అయితే అందించారు. మరి ఇది వరకే యూఎస్ లో ఉన్న సినీ మార్క్బెన్ అన్నిటిలో కూడా "సలార్" చిత్రం విడుదల కాబోతుండగా ఇపుడు అయితే యూఎస్ లో ఉన్న మార్కస్ థియేటర్స్ చైన్ అన్నిటిలో కూడా సలార్ చిత్రం విడుదల కాబోతున్నట్టుగా అనౌన్స్ చేశారు. దీనితో ఈ భారీ చిత్రం రిలీజ్ యూఎస్ ని కమ్మేస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించగా హొంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## సైంధవ్.. క్యారెక్టర్స్ తోనే హైప్ పెంచేస్తున్నారుగా..



రెగ్యులర్ కమర్షియల్ సినిమాల తర్వాత చాలామంది హీరోలు కొన్ని డిఫరెంట్ కథలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక సీనియర్ హీరోల్లో మంచి క్రేజ్ ఉన్న విక్టరీ వెంకటేష్ కూడా ఇప్పుడు అదే తరహాలో అడుగులు వేస్తున్నారు. యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో అతను చేస్తున్న సైంధవ్ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ టీజర్స్ కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశాయి. గతంలో ఎప్పుడు లేనంతగా వెంకటేష్ నుంచి హై వోల్టేజ్ యాక్షన్ ఈ సినిమాలో హైలెట్ కాబోతోందనీ తెలుస్తోంది. విక్టరీ వెంకటేష్కి 75వ సినిమాగా వస్తున్న సైంధవ్ చిత్రం ప్రతిభావంతులైన ఇక ప్రముఖ నిర్మాణ సంస్థ నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ఈ సినిమాను గ్రాండ్ గా భారీ బడ్జెట్ లో నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవలే షూటింగ్లో 8 మంది కీలక నటీనటులతో హై-ఆక్టేన్ ఎమోషనల్ క్లైమాక్స్ను ముగించారు. ఇక స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, చిత్ర నిర్మాతలు సినిమాలోని 8 ప్రధాన పాత్రలను పరిచయం చేయడానికి ఒక చిన్న వీడియోను విడుదల చేశారు. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరేమియా, సారా మరియు జయప్రకాష్ ప్రధాన తారాగణంను హైలెట్ చేశారు. కథ మొత్తం ఈ పాత్రల చుట్టూనే తిరుగుతుంది. ప్రతిభావంతులైన నటీనటులందరినీ ఒకేసారి హైలెట్ చేసి బజ్ క్రియేట్ చేశారు. ప్రమోషన్స్ విషయంలో కూడా దర్శకుడు శైలేష్ మొదటి నుంచి కూడా విభిన్నంగా ఆలోచిస్తున్నాడు.

అంతే కాకుండా సినిమా అప్డేట్స్ పర్ఫెక్ట్ టైమ్ లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, ఎస్ మణికందన్ కెమెరా మెన్ గా వర్క్ చేస్తున్నారు. గ్యారీ బిహెచ్ ఎడిటర్ అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత. సైంధవ్ అనేది పాన్ ఇండియా మూవీ, ఇది డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా అన్ని సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్ లోనే కాకుండా హిందీలో కూడా విడుదల కానుంది. మరి ఈ సినిమాతో వెంకటేష్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సక్సెస్ ను అందుకుంటాడో చూడాలి.

## రూమర్స్ పై స్పందించిన "భోళా శంకర్" మేకర్స్!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "భోళా శంకర్" కోసం అందరికీ తెలిసిందే. మరి కీర్తి సురేష్ అలాగే సుశాంత్ లాంటి యంగ్ నటులు నటించిన ఈ చిత్రం విషయంలో చాలానే రచ్చ రిలీజ్ డేట్ నాటి నుంచి నడిచింది. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం విషయంలో ఇప్పటివరకు పలు ఊహించని వార్తలు రూమర్స్ వెబ్ మీడియాలో ప్రచారం కాగా వాటికి నిర్మాత క్లారిటీ అంటూ కొన్ని చాట్స్ సహా పలు స్టేట్మెంట్స్ కూడా వైరల్ కాగా అసలు మేకర్స్ అయితే ఓ తుది క్లారిటీ భోళా శంకర్ వైపు నుంచి అందించారు. ప్రస్తుతం భోళా శంకర్ విషయంలో నడుస్తున్న రూమర్స్ కానీ ఫేక్ ప్రచారాలు గాని ఒక్క పర్సెంట్ గాని నిజం కాదు అవి అన్ని అబద్దాలు అని అలాగే నిరాధారిత ఆరోపణలు అని వారు వారించారు. ఆ వార్తలని ఎవరూ నమ్మవద్దని కోరుకుంటున్నామని అలాగే దానితో పాటుగా అసలు ఆ మ్యాటర్ కోసం డిస్కషన్ కూడా అవసరం లేదు అని క్లారిటీ ఇచ్చారు.

## "మార్క్ ఆంటోనీ" రిలీజ్ డేట్ ఫిక్స్!




కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ హీరోగా వెర్సటైల్ నటుడు ఎస్ జె సూర్య కూడా ఓ ముఖ్య పాత్రలో నటించిన లేటెస్ట్ చిత్రం "మార్క్ ఆంటోనీ". దర్శకుడు ఆదిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రం తమిళ్ సహా తెలుగులో కూడా మంచి బజ్ ని సంతరించుకోగా ఇక ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ గత కొన్నాళ్ల కితమే ఈ ఏడాది వినాయక చవితి కానుకగా రిలీజ్ చేస్తున్నట్టుగా ఫిక్స్ చేయగా.. ఇప్పుడు ఈ ఇండిపెండెన్స్ డే సందర్భంగా అయితే అనౌన్స్ చేసారు. ఇక దీనితో ఈ చిత్రం సరిగ్గా మరో నెల రోజుల్లో సెప్టెంబర్ 15న అయితే రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ చిత్రం డేట్ అయితే ఇప్పుడు ఫిక్స్ అయ్యింది. మరి ఈ చిత్రంలో మరో టాలెంటెడ్ నటుడు ఆర్య మరో ముఖ్య పాత్రలో నటించగా జీవీ ప్రకాష్ సంగీతం అందించాడు అలాగే మినీ స్టూడియోస్ వారు నిర్మాణం వహించారు.

## జైలర్ దర్శకుడు తెలుగు హీరోలను అవమానించారా..?



డ్రగ్స్, స్మగ్లింగ్, పిల్లల అక్రమ రవాణ, టెర్రరిజం.. వంటి సీరియస్ కథలకు డార్క్ కామెడీ జోడించి భిన్ చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు నెల్సన్ దిలీప్కుమార్. కెరీర్ ఆరంభంలోనే స్టార్ యాక్టర్స్ తో సినిమాలు చేస్తున్న ఆయన తాజాగా సూపర్ స్టార్ జైలర్ చిత్రంతో భారీ గ్రాండ్ హిట్ ను అందుకున్నారు. ఈ చిత్రం కోలీవుడ్ తో పాటు వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ ముందు వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగులోనూ చిరు భోళాశంకర్ డిజాస్టర్ అవ్వడం వల్ల మరిన్ని వసూళ్లను అందుకుంటూ దూసుకెళ్తోంది. అయితే ఈ చిత్రంలో టాప్ కమెడియన్ అండ్ వెర్సటైల్ యాక్టర్ సునీల్ ఓ పాత్ర పోషించిన సంగతి తెలిసింది. ఆయన పాత్రను తీర్చిదిద్దిన తీరు ఓ వర్గం తెలుగు ఆడియెన్స్ కు నచ్చలేదని తెలుస్తోంది. దర్శకుడు నెల్సన్ కుమార్ పై కాస్త ఆగ్రహానికి గురి చేసింది. ఈ చిత్రంలో సునీల్ ను ఓ డంబ్ తెలుగు హీరోగా చూపించారట. అలాగే మాకింగ్ తెలుగు స్టార్స్ మైండ్ లెస్ మసాలా ఫిల్మ్స్ చేస్తున్నట్లుగా సబ్ టైటిల్స్ వచ్చాయట. సినిమా సెకండాఫ్ లో సునీల్ డంబ్ (చెముడు) కామెడీ కాస్త ఎక్కువగా ఉంది. ఇదంతా చూసిన తెలుగు సినీ ప్రియులు దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ పై కాస్త మండి పడుతున్నారు. తెలుగు స్టార్స్ ను ఇలా ఎందుకు చూపించావంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది సైరన విధానం కాదని సూచిస్తున్నారు. ఇకపై తెలుగు మార్కెట్ ను దృష్టిలో పెట్టుకుని సినిమా చేసేటప్పుడు ఎలాంటి పాత్రలు క్రియేట్ చేయాలో నేర్చుకోమని అంటున్నారు. ఇకపై ఇలాంటి చెత్త పాత్రలు సృష్టిస్తే ఊరుకునేదే లేదని స్మాల్ హింట్ అండ్ వార్నింగ్ ఇస్తున్నారు. అయితే ఈ స్మాల్ కాంట్రవర్సీ పెద్దగా హైలైట్ అవ్వలేదు. నెల్సన్ దిలీప్ కుమార్ పై ఎఫెక్ట్ చూపలేదు. కానీ ఏది ఏమైనా ఇకపై తెలుగు హీరోలు, యాక్టర్ల గురించి పాత్రల ను తీర్చిదిద్దే తీరు విషయంలో కాస్త జాగ్రత్తగా వహించడం మంచిది. ఎందుకంటే ఆయనకు ఈ సినిమా అవకాశాలు అంత ఈజీగా రాలేదు. ఎన్నో విమర్శలను కూడా అందుకున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ తొలి సినిమా వేట్టై మన్నన్ ఆదిలోనే మొదలై ఆగిపోయింది. ఆ తర్వాత నయనతారతో తీసిన కొలమావు కోకిల, వరుణ్ డాక్టర్ సినిమాలు కష్టాలను ఎదుర్కొన్న మంచి హిట్ గా నిలిచాయి. కానీ ఆ తర్వాత విజయ్ దళపతితో తీసిన బీస్ట్ మిశ్రమ స్పందనలను అందుకుంది. ఇప్పుడు జైలర్ విషయంలోనూ ఆయన ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.